తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
మంగళవారం
21 జనవరి 2025
పేజీలు : 08

# నేటి నుండి 24 వరకు గ్రామసభలు

- గ్రామ సభల్లోనూ దరఖాస్తు తీసుకుంటాం..
- జనవరి 26 నుంచి నాలుగు నూతన పథకాల అమలు..
- జిల్లా ప్రజలు ఎలాంటి అపోహలను నమ్మొద్దు..
- గ్రామ సభలకు జిల్లా ప్రజలు సహకరించాలి..
- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు ప్రతినిధి, జనవరి 20(జనంసాక్షి) :** నేటి నుండి 24 వరకు గ్రామ సభల నిర్వహణకు విస్తృత ఏర్పాట్లు చేయడం జరిగినదని, దరఖాస్తు తీసుకుంటామని, లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ అని, జిల్లా ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.


అర్హులందరికి ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు చేరేలా పటిష్ట కార్యాచరణ అమలు చేస్తున్నట్లు, అందుకు గాను ఈ నెల 16 నుండి 20 వరకు క్షేత్ర స్థాయి దరఖాస్తులు పరిశీలన చేయడం జరిగిందని, 21 నుండి 24 వరకు గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా ప్రజలు సహకరించాలని జిల్లా తెలిపారు.

రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జారీ ప్రక్రియ మిగతా 2లో..

## భక్తులు ఫోటోలు తీయొద్దు సరే..

# షూటింగ్‌కు అనుమతెలా ఇచ్చారు?

- కాళేశ్వరంలో గర్భగుడిలో షూటింగ్..
- భక్తుల దర్శనానికి ఆటంకం..
- కాసులకు కక్కుర్తి పడ్డారా..?
- విస్మయం కలిగిస్తున్న అధికారుల తీరు..





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** దక్షిణ అరణ్యశైవక్షేత్రముగా పేరుగాంచిన శ్రీ కాళేశ్వరం ముక్తీశ్వర స్వామి దేవస్థానంలో భక్తులు ఫోటోలు తీయొద్దనే నిబంధనలు పెట్టారు అధికారులు.. అయితే ఇదే దేవస్థానంలో ఓ ప్రైవేట్ సాంగ్ షూటింగ్ కు అనుమతి ఇచ్చి అధికారులు విమర్శల పాలవుతున్నారు.. కాసులకు కక్కుర్తి పడి కాళేశ్వరంలో గర్భగుడిలో షూటింగ్ కు అనుమతి ఇచ్చి భక్తుల దర్శనానికి ఆటంకం కలిగించారు.. స్థానిక అధికారుల తీరు విస్మయాన్ని కలిగిస్తుంది.. సెల్ ఫోన్లకు అనుమతి ఇవ్వని అధికారులు ఏకంగా షటింగ్ లకు అనుమతి ఇవ్వడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ప్రధాన ఆలయంలో లింగం రూపంలో ఉన్న శివుడు, యముడు వద్ద సోమవారం ఓ ప్రైవేట్ పాటను చిత్రీకరించారు. సుమారు అరగంట పాటు ఆలయ తలుపులు మూసి పాట చిత్రీకరించారు. ఎంతో ప్రాచుర్యం, విశ్వాసం కలిగిన ఈ ఆలయంలో ఫోటోలు, వీడియోలు చిత్రీకరించవద్దని అధికారులు నిబంధనలు విధించారు. తాటికాయలంతా అక్షరాలతో బోర్డులను ఏర్పాటు చేశారు. భక్తులు సెల్ ఫోన్లను ఆరుబయట పెట్టి దర్శనానికి వెళ్లాలనే నిబంధనలు ఏర్పాటు చేశారు. అయితే ఈ నిబంధనలు కేవలం సామాన్యులకు మాత్రమే అన్నట్టు అధికారులు వ్యవహరిస్తున్నారు. ఆలయ అధికారులు గర్భగుడిలో ఏవైనా చిత్రీకరించినప్పుడు దేవదాయ, ధర్మాదాయ శాఖ ఉన్నతాధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకో వాల్సింది ఉండగా, స్థానిక అధికా రులు మాత్రం తమ స్వలాభార్జన కోసం తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. కాసులకు కక్కుర్తి పడి తమకు అనుకూలంగా అనుమతులు ఇస్తూ ఎలాంటి నిబంధనలు పాటించడం లేదని భక్తులు ఆరోపిస్తున్నారు.

స్థానిక ఆలయంలో దేవాదాయ, ధర్మాయశాఖ నిబంధనలకు విరుద్ధంగా అధికారుల పనితీరు ఉందని భక్తులు మండిపడుతున్నారు. గర్భగుడి తలుపులు మూసేసి మరీ షూటింగులు నిర్వహించడం పట్ల భక్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఆలయ సంప్రదాయాలను తుంగలో తొక్కి ఎలాంటి అనుమతులు తీసుకోకున్నా కూడా అధికారులు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని భక్తులు, గ్రామస్థులు విమర్శలు చేస్తున్నారు. రాష్ట్ర దేవాదాయ శాఖ అధికారులు దృష్టి సారించి బాద్యుల పై కఠిన చర్యలు తీసుకోవాలని, భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా చూడాలని భక్తులు కోరుతున్నారు.

# మహిళల ఆర్థికాభివృద్ధి ప్రత్యేక ప్రణాళిక

- ప్రభుత్వం అందిస్తున్న పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి..
- జిల్లా కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేస్తాం..
- అధికారులు మంచి మనసుతో పనిచేస్తూ ప్రజలలో స్థిర స్థాయిగా నిలిచిపోవాలి..
- మంత్రి ధనసరి అనసూయ సీతక్క



**ములుగు ప్రతినిధి, జనవరి 20(జనంసాక్షి) :** రాష్ట్రంలోని మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించిందని, మహిళా సంఘాల సభ్యులు అన్ని రంగాల్లో ఎదగడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలో ఇందిరమ్మ మహిళా శక్తి క్యాంటీన్ ను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎస్పీ డాక్టర్ శబరీష్, అదనపు కలెక్టర్ సంపత్ రావులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగడానికి రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ మహిళా క్యాంటీలను ఏర్పాటు చేస్తున్నామని, మహిళలు అన్ని రంగాలలో ఎదగడానికి ప్రత్యేక చోరువ తీసుకుంటున్నామని వివరించారు. జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడంలో భాగంగా కార్పొరేట్ కంపెనీల సహాయంతో 8 గ్రామాలను దత్తత తీసుకొని రెండున్నర కోట్ల రూపాయలతో ఆయా గ్రామాల్లో అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందని, జిల్లా కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని జిల్లాలోని అన్ని గ్రామాలలో రోడ్డు డ్రైనేజీ పనులను చేపట్టి సంవత్సర కాలంలో పూర్తి చేస్తామని అన్నారు. జిల్లా ప్రజలు అనేక సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న జిల్లా కేంద్రంలోని బస్టాండ్ నిర్మాణ పనులు ఐదు కోట్ల 11 లక్షల రూపాయలతో హైటెక్ తరహాలో నిర్మించడంతో పాటు ఏటూర్ నాగారంలో బస్ డిపో ఏర్పాటు కోసం ఏడు కోట్ల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. అభివృద్ధి పనులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ నాణ్యత తొ పూర్తి చేయాలని సూచించారు. ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా ములుగు జిల్లాలో పర్యాటక ప్రాంతం అభివృద్ధి చెందుతున్నదని యోనిస్కో గుర్తింపు పొందిన రామప్ప తో పాటు లక్నవరం, సమ్మక్క సారలమ్మ జాతర, బొగత జలపాతం పర్యాటకులను ఆకట్టుకునే విధంగా దట్టమైన అటవీ ప్రాంతంలో బ్లాక్ బెర్రీని ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. జిల్లాలోని నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాలు పొందడానికి నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని త్వరలోనే ప్రారంభించబోతున్నామని, ఈ శిక్షణ ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేట్ రంగాలలో ఉద్యోగాలు పొందే అవకాశం ఉందని అన్నారు. జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూనే ప్రభుత్వ పథకాలు అర్హులకు అందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. జిల్లాలో పనిచేస్తున్న అన్ని శాఖల అధికారులు మంచి మనసుతో పనిచేస్తూ ప్రజలలో స్థిరస్థాయిగా నిలిచిపోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరిటెంట్ డాక్టర్ జగదీష్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ లాల్, డిపిఓ దేవరాజ్, ఏపీడి బాలస్వామి, కిసాన్ సెల్ అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో

# ముగ్గురు ఇన్స్ స్పెక్టర్ల బదిలీ

**వరంగల్ ఈస్ట్, జనవరి 20 (జనం సాక్షి) :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ముగ్గురు ఇన్స్ స్పెక్టర్లను బదిలీ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ఉత్తర్వులు జారీచేశారు. బదిలీ అయినవారిలో వరంగల్ కు అలార్ట్ అయిన ఎస్. శ్రీనివాస్ ను నెక్కొండ సర్కిల్ ఇన్స స్పెక్టర్ గా, ఇక్కడి ఇన్స స్పెక్టర్ చంద్రమోహన్ ఎస్. బి కి అలాగే ఎస్. బి లో వున్న ప్రతాప్ ను మల్టీ జోన్ కు బదిలీ అయ్యారు.




# కుమారుడి జ్ఞాపకార్థం తల్లిదండ్రుల దాతృత్వం!

- ఉప్పరపల్లి ఉన్నత పాఠశాలలో రూ. 1 లక్ష 15 వేల కళావేదిక నిర్మాణం
- 150 మంది విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ

**చెన్నారావుపేట, జనవరి 20 (జనం సాక్షి):** మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు తమ కుమారుడి జ్ఞాపకార్థం తల్లిదండ్రులు రూ. 1 లక్ష 15 వేల విలువైన కళావేదికను నిర్మించారు. ఇంజనీరింగ్ చదువుతూ సంవత్సరం క్రితం రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందిన కుమారుడు కసరబోయిన నాగరాజు జ్ఞాపకార్థం అతని తల్లిదండ్రులు కసర బోయిన మిగతా 2లో..

# డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి ప్రధాన కారణం

- ఉట్నూర్ ఏఎస్పీ కాజల్

**అదిలాబాద్ ప్రతినిధి, (జనంసాక్షి) :** నార్నూర్ మండలం మాలేపూర్ గ్రామ శివారు మూలమలుపు వద్ద జరిగిన ప్రమాదానికి ప్రధాన కారణం డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రధాన కారణమని ఉట్నూర్ ఏ ఎస్పీ కాజల్ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గుడిహత్నూర్ మండలం సూర్యగుడకు సంబంధించిన ఆదివాసీ గిరిజనులు 50 మంది ఐచర్ వాహనంలో నార్నూర్ మండలంలోని కప్లే దేవస్థానం కు ఇంటి దేవతల స్నానాల కోసం బయలు దేరడం జరిగిందన్నారు. కార్యక్రమం ముగించుకొని తిరిగి వస్తున్న క్రమంలో సాయంత్రం 4:30 గంటల సమయంలో నార్నూర్ మండలంలోని మాలేపూర్ గ్రామ శివారులో ఘాట్ సెక్షన్ వద్ద మూలమలుపు తిరుగు తుండగా ఐచర్ బోల్తా పడిందన్నారు. ఈ ఘటనలో ఐచర్ డ్రైవర్ కనక శ్రీరామ్ వయస్సు 26 సంవత్సరాలు, పూనగూడ తోషం గ్రామం, గుడిహత్నూర్ మండలం డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నిర్లక్ష్యంగా నడిపి ప్రమాదానికి కారణమయ్యాడని ఉట్నూర్ ఎఎస్పి కాజల్ తెలిపారు. ఈ ప్రమాదంలో దాదాపు 37 మంది ఆదివాసీ గిరిజనులు గాయపడగా అందులో ఇప్పటివరకు కుమ్ర మాల్కు, తుడుసం నాగుబాయ్ మృతి చెందడం జరిగిందని తెలిపారు. ప్రమాదానికి కారణమైన డ్రైవర్ పై క్రైమ్ నెంబర్ 7/25, %బ/వఎ 106(1), 125 (ఎ%) బి ఎన్ ఎస్ ఎస్ తో నార్నూర్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఘటనపై విచారణ కొనసాగుతుందని, ప్రమాదానికి కారణమైన డ్రైవర్ ను అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. ప్రమాదంలో గాయపడిన మిగిలిన వారు రిమ్స్ ఆదిలాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్నారని ఆమె తెలిపారు.

## నేటి నుండి 24 వరకు గ్రామసభలు

ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం నుంచి ప్రారంభించనుందని, వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా పంట వేసినా, వేయక పోయినా అందుతుందని, రైతులు అనవసర అపోహలు పెట్టుకోవద్దని, రైతు భరోసా పథకానికి ఎటువంటి పరిమితులు లేవని, వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు 12 వేలు పెట్టుబడి సహాయం ప్రభుత్వం అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. భూమిలేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి 12 వేలు రూపాయలను అందించనున్నట్లు, ఒక్కో విడతకు 6 వేల చొప్పున రెండు విడతలుగా అందించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించనుందని, 2023-24 సంవత్సరానికి ఉపాధి హామీ క్రింద పని చేసిన భూమి లేని రైతు కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందని అన్నారు. జిల్లాలో 20 రోజులు ఉపాధి హామీ కూలీలుగా పని చేసిన కార్మికుల జాబితాను తీసుకొని ఆధార్ కార్డు ట్యాగ్ ప్రకారం పరిశీలిస్తూ భూమిలేని కుటుంబాలను ఎంపిక చేయడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇండ్ల సర్వే ద్వారా సొంత భూమి ఉండి ఇండ్లు లేని కుటుంబాల జాబితాను సిద్ధం చేశామని, గ్రామ సభలో అభ్యంతరాలను స్వీకరించడం జరుగుతుందని, గ్రామ సభలో అర్హుల జాబితా గ్రామాల వారీగా సిద్ధం చేసిన తర్వాత నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి



- మెరుగుపడనున్న ప్రజల జీవన ప్రమాణాలు..

మంత్రి సీతక్క..

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని రాష్ట్ర పంచాయతి రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. జయశంకర్ జిల్లా భూపాలపల్లి మండలం బావుసింగ్ పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని లక్మీపురం తండాలో 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న రహదారి నిర్మాణ పనులకు సోమవారం మంత్రి సీతక్క చేతులమీదుగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పంచాయతి రాజ్ శాఖ ద్వారా దేవదత్ స్వామి ఇంటి నుండి మామిడిశెట్టి సదానందం పొలం వరకు, ఎంబడి సదయ్య పొలం నుండి ఒజ్జల కుమార స్వామి పొలం వరకు10 లక్షలతో నిర్మించనున్న రహదారి. పనులకు శంకుస్థాపన చేయడం అభినందనీయమన్నారు. లక్మీపురం తండా గ్రామాలకు రహదారుల అభివృద్ధితో ప్రజల రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచడమే కాకుండా, వాణిజ్య, సామాజిక కార్యకలాపాలకు కూడా మేలు చేస్తుందని వివరించారు. ఈ ప్రాంత ప్రజలు చాలా రోజుల నుంచి రహదారి నిర్మాణం కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. గ్రామంలో నిరుపేదలు ఉన్నారని రేషన్ కార్డులు, ఇండ్లు లేని వారు 24న జరుగనున్న గ్రామసభలో దరఖాస్తులు ఇవ్వాలని తెలిపారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని తెలిపారు. గ్రామాభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయ లక్ష్మి, డిపిఒ నారాయణ రావు, పీఆర్ ఈఈ వెంకటేశ్వర్లు, అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామసభలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి

- ఈ నెల 21 నుండి 24 వరకు గ్రామ సభలను ఖచ్చితంగా షెడ్యుల్ ప్రకారం నిర్వహించాలి
- లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ
- అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యం
- ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు అధికారులందరూ అంకితభావంతో పనిచేయాలి
- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్ బ్యూరో, జనవరి 20(జనం సాక్షి):** సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మచారి తో కలిసి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లాలోని ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, ఇతర సంబంధిత అధికారులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 26న అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాల (రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు) పై ఈ నెల 21 నుండి 24 వరకు గ్రామ సభల నిర్వహణపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి కీలకమైన నాలుగు సంక్షేమ పథకాల అమలును జనవరి 26న ప్రారంభించనున్న నేపథ్యంలో ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలను షెడ్యూల్ వారీగా ఖచ్చితంగా సమయపాలన పాటిస్తూ నిర్వహించాలని, ఎక్కడ కూడా నిర్లక్ష్యాని తావు లేకుండా అధికారులందరూ అత్యంత జాగ్రత్తగా ఈ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని పేర్కొన్నారు. గ్రామ సభల్లో వచ్చే ఫిర్యాదులపై రిజిస్టర్ లను ఏర్పాటు చేసి, అర్జీలను స్వీకరించాలని, గ్రామ సభలలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని, గ్రామ సభలను ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలో నిర్వహించాలని, గ్రామ సభలకు విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలలో లబ్దిదారుల జాబితాను గ్రామ సభల్లో చదివి వినిపించాలని, అభ్యంతరాలుంటే దరఖాస్తులు స్వీకరించాలన్నారు. ఎలాంటి అపోహలు తలెత్తకుండా ప్రజలకు స్పష్టంగా వివరించాలని, ఈ మొత్తం సంక్షేమ పథకాల రోజు వారీ ప్రక్రియను మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. గ్రామ సభల తీర్మాన ప్రతులను సురక్షితంగా, ఎంతో జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిపిఓ హరిప్రసాద్, డిఎస్ఓ ప్రేమ్ కుమార్, ఇతర జిల్లా ప్రత్యేక అధికారులు, మండలాల ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కుమారుడి జ్ఞాపకార్థం తల్లిదండ్రుల దాతృత్వం!



కట్టయ్య- రమాదేవి దంపతులు తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కళా వేదిక నిర్మాణం కొరకు కలాం ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు మహమ్మద్ భాషు మియా, పరికి మధుకర్ ఇతర సభ్యుల కోరిక మేరకు తమ కుమారుడి జ్ఞాపకాలు చిరకాలం నిలిచిపోవాలని, విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఉండాలనే సదుద్దేశంతో కట్టయ్య- రమాదేవి దంపతులు తమ కుమారుడిని కోల్పోయిన బాధలో ఉండి కూడా మనో నిబ్బరంగా కళావేదిక నిర్మించి ఇవ్వడం చిరస్మరణీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ ప్రశంసించారు. యువత రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా వాహనాలను జాగ్రత్తగా నడపాలని హెల్మెట్ తప్పక ధరించాలని వందలాది మంది విద్యార్థులకు ఉపయోగపడే విధంగా సేవా భావంతో కన్న తల్లిదండ్రులు తమ కుమారుడి జ్ఞాపకార్థం విద్యార్థుల సౌకర్యం కళావేదిక నిర్మించడం వారు అందరికి ఆదర్శప్రాయమని ఉప్పరపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి కృష్ణంరాజు తెలిపారు. అనంతరం 150 మంది విద్యార్థులకు ప్లేట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కళావేదిక నిర్మించిన కట్టయ్య రమాదేవి దంపతులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ చింతకింది సుజాత, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, కలామ్స్ ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు మహమ్మద్ బాషు మియా, పరికి మధుకర్, పోగుల అశోక్, బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ అధ్యక్షులు పులి దేవేందర్, కసరబోయిన నాగరాజు కుటుంబ సభ్యులు అఖిల, లచ్చమ్మ, రమ, బంధు మిత్రులు, గ్రామస్తులు, యువజన సంఘాల సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిర్మాణ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైకిల్ ల పంపిణీ



**గోవిందరావుపేట (జనంసాక్షి) :** సింక్రోని, ఓపెన్ టెక్స్ సంస్థల సహాయ సహకారాలతో, నిర్మాన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మంత్రి సీతక్క విద్యార్థులకు సైకిళ్ళ పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో సింక్రోని, ఓపెన్ టెక్స్ సంస్థల సహాయ, సహకారాలతో నిర్మాణ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మారుమూల గ్రామాల విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా అట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మాత్యులు శ్రీమతి గౌరవ దనసరి అనసూయ సీతక్క విచ్చేసి విద్యార్థులకు 130 సైకిళ్ళు పంపిణీ చేశారు. అలాగే ఎల్బీనగర్ గ్రామంలో బోర్ వెల్ ప్రారంభించారు. అనంతరం సీతక్క మాట్లాడుతూ సింక్రోని, ఓపెన్ టెక్స్ సంస్థలను సహాయ సహకారాలను అలాగే నిర్మాణ స్వచ్ఛంద సంస్థ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, గోవిందరావుపేట మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, నిర్మాణ స్వచ్ఛంద సంస్థ సభ్యులు మయూర్, ప్రియ తదితరులు పాల్గొన్నారు.

# సయ్యద్ మాషూకు రబ్బాని ఉరుసు విజయవంతం చేయాలి




**వరంగల్ ఈస్ట్, జనవరి 20 (జనంసాక్షి) :**వరంగల్ తూర్పు నియోజకవర్గం అండర్ రైల్వే గేట్ ప్రాంతంలోని ఉరుసులో గల సయ్యద్ మాషకు రబ్బాని వరుసను ఈనెల 22,23వ తేదీలలో విజయవంతం చేయాలని సయ్యద్ షా మోహియోద్దీన్ ఖాద్రి అహ్మద్ బుకియార్ ఖాద్రి ఆల్ జిలాని హల్మరోఫ్ హాసిఫ్ భాషా ఖాద్రి తెలిపారు.ఈ మేరకు సోమవారం ఉరుసు దర్గా ప్రాంతంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 469వ ఉరుసును విజయవంతం చేసేందుకు ఇక్కడ అధికారులు ప్రజాప్రతినిధులు అన్ని రకాల ఏర్పాటు చేస్తున్నారని అన్నారు.జిల్లా రాష్ట్ర నలుమూలల నుండి వచ్చే అనేకమందికి ఎలాంటి ఇబ్బంది లేకుండా తగిన సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు.పోలీసులు కూడా బందోబస్తు నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేసుకున్నట్లు చెప్పారు.ఈ సందర్భంగా 469వ సయ్యద్ మాషకు రబ్బాని ఉరుసుకు సంబంధించిన వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు సయ్యద్ షా జమాలుద్దీన్ ఖాదిరి ఖలీద్ పాషా ఖాద్రీ అబ్దుల్లా ఖాద్రీ అంజాద్ ఖాద్రి సయ్యద్ సుభాన్ మారూఫ్ తదితరులు పాల్గొన్నారు.

# జనంసాక్షి క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఏసిపి నందిరాం నాయక్



**వరంగల్ ఈస్ట్, జనవరి 20 (జనంసాక్షి) :** వరంగల్ జిల్లా జనం సాక్షి 2025 క్యాలెండర్ను సోమవారం వరంగల్ ఏసిపి నందిరాం నాయక్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంచలంచెలుగా ఎదుగుతూ ప్రజల మన్ననలు పొందుతున్న జనం సాక్షి పత్రిక మరింత ప్రజల ఆశీర్వాదాలు పొందేలా పలు కథనాలు వార్తలు రాయాలని ఆకాంక్షించారు. సామాజిక రుగ్మతలను తొలగించడంలో ప్రముఖ పాత్ర పోషించాలని ఏసిపి సూచించారు.ఈ కార్యక్రమంలో మట్టెవాడ ఇన్స్పెక్టర్ గోపి, సబ్ ఇన్స్పెక్టర్ నవీన్, వరంగల్ జనం సాక్షి బ్యూరో సురేష్ బాబు, జనం సాక్షి ఎంజీఎం రిపోర్టర్ రంజిత్, దామెర రిపోర్టర్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు డయల్ యువర్ ఆర్టీసీ హనుమకొండ డిఎం



**వరంగల్ ఈస్ట్, జనవరి 20 (జనంసాక్షి) :**డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని ఈనెల 21న మంగళవారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు హనుమకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ భూక్యా ధరంసింగ్ తెలిపారు. తమ డిపో పరిధిలోని జమ్మికుంట, వేలేరు, ఐనవోలు, పర్వతగిరి, సంగెం ,ఖిలావరంగల్, హనుమకొండ, హసన్ పర్తి, కమలాపూర్, వరంగల్ మండలాల ప్రజలకు మరింత సౌకర్యవంతమైన ప్రయాణ సౌకర్యం కొరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమానికి తమ పరిధిలోని మండలాల ప్రజలు తాము సూచించిన సమయంలో 9959226049కు ఫోన్ చేసి తమ విలువైన సూచనలను, సలహాలను అందించి మరింత సౌకర్యవంతమైన ప్రయాణంతోపాటు, డిపో అభివృద్ధికి సహకరించాలని డిఎం భూక్యా ధరంసింగ్ కోరారు.

# హెల్మెట్ ధరించాలంటూ మోటార్ సైకిల్ ర్యాలీ



**వరంగల్ ఈస్ట్, జనవరి 20 (జనంసాక్షి) :** రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా వరంగల్ ఆర్టిఏ ఆధ్వర్యంలో ఖమ్మం ప్రధాన రహదారి నాయుడు బంక్ జంక్షన్ వద్ద సోమవారం ఆర్టిఏ సిబ్బందితోపాటు పోలీసులు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని ప్రధాన ఉద్దేశంతో ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీని ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ ర్యాలీ, ఖమ్మం ప్రధాన రహదారి నుండి వరంగల్ వరకు వెళ్లి ప్రజలకు హెల్మెట్ ధరిస్తే ఎలాంటి ప్రయోజనము వివరించేలా పలు రకాల ఫ్లకార్డులతో వాల్ పోస్టర్లతో ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జయపాల్ రెడ్డి , నాల్గవ బెటాలియన్ కు చెందిన ఎంటీవో కృష్ణ, ఆర్ఐ రాజకుమార్ తోపాటు వరంగల్ ట్రాఫిక్ పోలీసులు ఆర్టిఏ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయులు రాములుపై జరిగిన దాడిని ఖండించాలి

- విద్యా సంస్థలలో మతోన్మాద శక్తుల జోక్యాన్ని నిరసిస్తున్నాం
- డిటిఎఫ్ మండల అధ్యక్షులు అంగోతు భద్రయ్య



**చెన్నారావుపేట,జనవరి20,(జనంసాక్షి):** ప్రధానోపాధ్యాయులు రాములుపై జరిగిన దాడిని ఖండించాలని విద్యా సంస్థలలో మతోన్మాద శక్తుల జోక్యాన్ని నిరసిస్తున్నట్లు డిటిఎఫ్ చెన్నారావుపేట మండల అధ్యక్షులు అంగోతు భద్రయ్య అన్నారు.సోమవారం అన్ని ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో మధ్యాన భోజన విరామ సమయంలో ప్రధానోపాధ్యాయులు రాములుపై జరిగిన దాడికి నిరసనగా నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డిటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు అంగోతు భద్రయ్య మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు పై జరగిన దాడిని ఖండిస్తున్నట్లు తెలిపారు.దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యాబోధన చేసే సమయంలో అయప్ప స్వామి మాల ధరించిన 8వతరగతి చదివే విద్యార్థికి అనుకోకుండా జరిగిన చర్యకు విద్యార్థిని కావాలని కాలుతో తన్నినట్లు ఆరోపణచేస్తూ దాడి చేయడం విద్యార్థి కాళ్లు మొక్కించడం లాంటి చర్యలను బుద్ధిజీవులు ఖండించాలన్నారు. విద్యాసంస్థలో మతోన్మాద శక్తుల జోక్యాన్ని ప్రతి ఒక్కరు ఖండించాల్సిన అవసరం ఉందన్నారు.రాష్ట్రంలోని అన్ని పాఠశాలలు, కళాశాలల్లో, విశ్వవిద్యాలయాల్లో విద్యా సంస్థల్లో మతోన్మాద శక్తుల జోక్యాన్ని వివరిస్తూ వ్యతిరేకిస్తు, ఖండిస్తూ నల్ల బ్యాడ్జిలు ధరించి అన్ని ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థి సంఘాలు నిరసనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.డిటిఎఫ్, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘ, యూటీఎఫ్, టిపిటిఎఫ్, పిఆర్‌టియు, డిబిఎఫ్, బిటిఎఫ్, ప్రధానోపాధ్యాయుల అసోసియేషన్, గురుకుల జేఏసీ, పిడిఎస్‌యు, పివైఎల్, బాలల హక్కుల సంఘం సంఘాలన్ని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో యాకయ్య, స్వామి, రాజు, విష్ణు, పావని, సునిత, వనిత, అక్షయ, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# దళారులను నమ్మకండి

- ప్రతి పేదవాడికి పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం.



**వాజేడు,(జనంసాక్షి) :** ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ అన్నారు. సోమవారం వాజేడు మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ఇప్పిస్తామని కొంతమంది పేదల దగ్గర డబ్బులు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి రావడం జరిగిందన్నారు. ఎవరు కూడా దళారులను నమ్మి మోసపోకండి అని అన్నారు. గుడ్డిగా నమ్మి డబ్బులు ఎవరికి ఇవ్వొద్దని అర్హులైన ప్రతి పేదవారిని అధికారులే గుర్తించి సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రతి గ్రామపంచాయతీలో గ్రామసభలు నిర్వహించి ఎంపిక చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దంతులూరి విశ్వనాథ ప్రసాదరాజు ఎస్కే కాజావలి మల్లెల దుర్గారావు చెన్నం ఎల్లయ్య కాకర్లపూడి కళ్యాణ్ చిక్కుడి వెంకటేశ్వర్లు సుధీర్ భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి



**సారంగాపూర్,జనవరి20(జనంసాక్షి) :**సారంగాపూర్ మండలంలోని చించోలి బి గ్రామానికి చెందిన భాస్కర్ రెడ్డి అనసూయ దంపతులు ఇటీవల ఆత్మ హత్య చేసుకున్నారు.ఈ విషయాన్ని తెలుసుకొని బాధిత కుటుంబాన్ని సోమవారం మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వీరి వెంట జడ్పీటిసి ఫోరం జిల్లా మాజీ అద్యక్షులు పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు నల్ల వెంకటరామ్ రెడ్డి,అడెల్లి టెంపుల్ మాజీ చైర్మన్ ఐఐటి చందు, బన్సబెల్లి పిఎసిఎస్ చైర్మన్ రమణారెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ,మాజీ ఉపాధ్యక్షులు భూమేష్ ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ హమ్మద్ ముక్తేర్ ,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు షేక్ శేఫిక్, ఆలూర్ చించోలి గ్రామ మాజీ మాజీ సర్పంచులు సాయి కృష్ణ చాట చంద్రశేఖర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాశీనాథ్, వంజరి కిషన్ తదితరులు ఉన్నారు.

# కోడిపందాల స్తావరంపై పోలీసుల దాడి



**చెన్నూర్, జనవరి, 20 (జనంసాక్షి) :** మండలంలోని పొన్నారం గ్రామ శివారులో రహస్యంగా కోడిపందాలు నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు పోలీసులు దాడి చేసి పట్టుకోవడం జరిగింది. ఈ దాడిలోఇద్దరు పట్టుబడగా మిగతావారు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. పట్టుబడిన వారి వద్ద మూడు పందెం కోళ్ళు ,రెండు కత్తులు ,మూడు సెల్ ఫోన్లు ,తొమ్మిది ద్విచక్ర వాహనాలు, 200630 నగదు స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఈ మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కోడిపందాలు, పేకాట, చట్టవ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ఈ సందర్భంగా ఎస్‌హెచ్‌ఓ రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# వినతులు త్వరితంగా పరిష్కరించండి





**వరంగల్ఎంజీఎం,(జనంసాక్షి):** ప్రజావాణి (గ్రీవెన్స్) వినతులు త్వరితగతిన పరిష్కరించాలని బల్దియా కమీషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రదాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో కమీషనర్ పాల్గొని ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు.ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా, ఇంజనీరింగ్ 23,హెల్త్ సానిటేషన్ 7, ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ) 11,టౌన్ ప్లానింగ్ 30,మంచినీటి సరఫరా2,జనరల్ 4,మొత్తంగా 77 వినతులు స్వీకరించారు.ఇట్టి కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, సిఎంహెచ్‌ఓ డా. రాజిరెడ్డి, సిహె చ్ ఓ రమేష్ బయలజిస్ట్ మాధవ రెడ్డి ఇన్చార్జి సిపి రవీంద్ర డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి పాల్గొన్నారు .

## మృతుల కుటుంబలను పరామర్శించిన మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి

◆ ఒక్కొక్కరికి 5 వేల చొప్పున ఆర్థిక సహాయం



**స్టేషన్ ఘన్పూర్, జనవరి 20,(జనంసాక్షి)** :మండలంలోని తాటికొండ గ్రామం లో 6వ వార్డులో కొద్దిరోజుల క్రితం సూరత్ యాదగిరి నాన్న మారపాక గట్ట య్య ఇటీవల మృతి చెందడం జరిగింది.అదేవిధంగా 5వ వార్డులో బుస్స కృష్ణ మూర్తి ఆదివారం రాత్రి మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న స్టేష న్ ఘనపూర్ మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి సోమవారం రోజున ఇరువురి కుటుంబ సభ్యులను పరామర్శించి ఒక్కొక్కరికి 5 వేల చొప్పున ఇరువురి కుటుంబ సభ్యులకు 10 రూపాయల ఆర్థిక సాయం అందించడం జరిగింది .ఈకార్యక్రమంలో మార్క శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ మారపాక రాములు, మారపాక శ్రీను, మారపాక శ్రీధర్, మారపాక ఎల్లస్వామి, మార పాక రాజ, గుండె యాదగిరి, మారపాక సంపత్, మార పాక యాదగిరి,మారపాక శ్రీని వాస్, మారపాక నాగేష్, మారపాక యాకస్వామి, మారపాక నందు, తాటికొండ సంపత్,బలిజ రాజు, పాలకుర్తి నాగరాజు,పులి రవి, దామెర శ్రీను, బొల్లం నాగరాజు,మేకల అనిల్, కుల పెద్దలు, గ్రామ పెద్దలు,కుటుంబసభ్యులు తదిత రులు పాల్గొనడం జరిగింది.

## క్షేత్రస్థాయిలో రైతు భరోసా సర్వే



**నెరడిగొండ జనవరి20(జనంసాక్షి):**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నాలుగు పథకాలు అమలులో భాగంగా రైతు భరోసా పథకానికి అర్హులను గుర్తించి వ్యవసాయనికి యోగ్యతకానీ భూములను గుర్తించుటకు మండల వ్యవసాయ అధికారి కృష్ణవేణి,మండల ప్రత్యేక అధికారి రవీందర్ ల ఆధ్వర్యంలో సోమవారం రోజున మండలంలోని బుగ్గారాం గ్రామ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు భరోసా సర్వేను పకడ్బందీగా చేపట్టాలని రైతు భరోసా సర్వేలో అర్హులైన లబ్ధిదారులకు గుర్తించి వ్యవసాయ యోగ్యత కాని భూములను గుర్తించలని,ఎలాంటి తప్పులు జరగకుండా బాధ్యతగా నమోదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపిఓ లక్ష్మన్ ఏఈ సతీష్ ఏఈఓ జైపాల్ ఎంసి శంకర్ జైరాం జీపీ సెక్రెటరీ సంబంధిత అధికారులు రైతులు పాల్గొన్నారు.

## జనంసాక్షి క్యాలెండర్ ఆవిష్కరించిన డిపిఆర్ఓ అయూబ్



**వరంగల్ ఈస్ట్, జనవరి 20 (జనంసాక్షి) :**వరంగల్ హనుమకొండ జిల్లాలకు సంబంధించిన జనం సాక్షి 2025 క్యాలెండర్ను సోమవారం వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్లో వరంగల్ డిపిఆర్ఓ అయూబ్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన జనం సాక్షి పత్రిక యాజమాన్యానికి, విలేకరులకు, ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనం సాక్షి వరంగల్ జిల్లా బ్యూరో సురేష్ బాబు తో పాటు విలేకరులు రంజిత్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## వజ్రం 2244 ప్రదర్శన క్షేత్రాన్ని పరిశీలించిన నాగుర్ల

◆ తెగుళ్లను తట్టుకునే రకాలను ఎంచుకోవాలని సూచన



**రేగొండ,జనవరి20(జనంసాక్షి):**మారుతున్న కాలానికి అనుకూలంగా మిర్చి కొత్త వంగడాలను ఎంచుకొని రైతులు లాభాల బాట పట్టాలని రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు అన్నారు.కొత్త సాంకేతికతతో తయారయ్యేటు వంటి విమల్ సీడ్స్ వారి వజ్రం 2244 అనే వంగడం పరకాలలోని మణికంఠ ట్రేడర్స్ శ్రీ రాం రవీందర్ ద్వారా విక్రయించి గోరుకొత్తపల్లి మండలం జగ్గయ్యపేట గ్రామానికి చెందిన తనుగుల రమేష్ అనే రైతు పెట్టడం జరిగిందన్నారు.అట్టి పంట శెనును సోమవారం సందర్శించిన ఆయన ఈ మిర్చి పంట బాగా పూత, కాత కాసిందని ప్రస్తుతం మిర్చి పంటలో వచ్చేటువంటి తెగుళ్లను తట్టుకొని పెద్ద మొత్తంలో అధిక మిరపకాయలు పడ్డాయని,అధిక దిగుబడి సాధించవచ్చని,రైతుకు అధిక దిగుబడి వస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. రైతులు నాణ్యమైన వంగడాలు వాడినట్లయితే అధిక దిగుబడి సాధించవచ్చు కోరారు.చుట్టుప్రక్కల 25 గ్రామాల నుండి వచ్చినటువంటి సుమారు 400 మంది రైతులు వ్యవసాయ ప్రదర్శన క్షేత్రాన్ని సందర్శించి,తమ యొక్క ఆనందాన్ని వ్యక్తం చేశారు.పంటలకు సంబంధించినటువంటి వివిధ వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో విమల్ సీడ్స్ మేనేజర్ అమ్మి రెడ్డి రాజు, విమల్ సీడ్స్ డిస్ట్రిబ్యూటర్ మరియు మణికంఠ ట్రేడర్స్ శ్రీ రాం రవీందర్,విమల్ సీడ్స్ ఎండిఓలు కొడారి రాజు,నాగుర్ల విక్రమ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మల్హర్ మండలంలో గ్రామ సభలు

◆ ఎంపిడిఓ శ్యామ్ సుందర్




**మల్హార్, జనవరి 21(జనంసాక్షి) :**ప్రభుత్వ పథకాలు రైతు భరోసా, నూతన రేషన్ కార్డ్స్, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, లబ్ధిదారుల ఎంపిక కోసం భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండల పరిధి లోని గ్రామాలకు ఈ నెల 21మంగళవారం నుంచి గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ శ్యామ్ సుందర్ ఒక ప్రకటనలో తెలిపారు. 21మంగళవారం అడ్వాలాపల్లి, దుబ్బపేట, చిన్నతూండ్ల,22బుధవారం రోజున ఎడ్ల పల్లి, కొయ్యూరు, కొండం పేట, ఆన్సన్ పల్లి, మల్లంపల్లి,23గురువారం రోజున ఇప్పలపల్లి, మల్లారం, నాచారం,24న తాడిచర్ల, వల్లెంకుంట, పెద్దతూండ్ల, రుద్రారం గ్రామ పంచాయతీలలో గ్రామ సభలు జరుగుతాయి అని తెలిపారు.

## అక్రమ నిర్మాణాలు నిర్మిస్తే కఠిన చర్యలు

◆ తీవ్ర హెచ్చరిక : ఎంపీఓ వీరాస్వామి



**కాటారం, జనవరి 20 (జనంసాక్షి):** ఇంటి నిర్మాణం చేపట్టబోయే యజమానులు తప్పనిసరిగా పంచాయతీరాజ్ చట్టం మేరకు అనుమతులు తీసుకోవాలని కాటారం మండల పరిషత్ పంచాయతీ అధికారి వీరస్వామి కోరారు. సోమవారం మండలంలోని రేగుల గూడెం గ్రామపంచాయతీ పరిధిలో ఇటీవల అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారనే కారణంతో నిర్మాణ సామాగ్రిని ఆయా గ్రామపంచాయతీలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని వివరించారు. కాగా రేగుల గూడెం, గంగారం అడ్డరోడ్డు, బూడిదిపల్లి తదితర గ్రామాల ప్రజలు ఎలాంటి ముందస్తు గ్రామపంచాయతీ నుంచి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారని తమ దృష్టికి వచ్చిందని ఆయన వివరించారు. తప్పనిసరిగా గ్రామపంచాయతీ అనుమతులు తీసుకోవాలని లేనియెడల పంచాయతీరాజ్ ఆక్ట్ ప్రకారంగా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్న భవన నిర్మాణ యజమానులకు షోకాసు నోటీసులు అందజేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. పనులను చేపడుతున్న ఇంటి యజమానులను తీవ్రంగా మందలించారు. పంచాయతీ అధికారులు, కార్యదర్శులు, సిబ్బందిని ఎవరైనా దుర్భాషలాడిన, విధులకు ఆటంకం కలిగించిన ఎడల వారిపై భారత న్యాయ సంహిత చట్టం మేరకు కఠిన శిక్షలు అనుభవించాల్సి వస్తుందని హెచ్చరించారు. మండలంలో ఎక్కడైనా అనుమతులు లేకుండా ఇంటి నిర్మాణాలు చేపడుతున్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## తాడిచర్ల కళాశాలలో మధ్యాహ్న భోజనం ప్రారంభం



**మల్హార్, జనవరి 20(జనంసాక్షి) :**భూపాలపల్లి జిల్లా మలహర్ మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల తాడిచెర్లలో విద్యార్థులకు సోమవారం నాడు కళాశాల ప్రిన్సిపల్ విజయ దేవి, తాజా మాజీ ఎంపీపీ చింతల మలహాల్ రావు,విద్యార్థిని, విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాలు, అసోసియేషన్ సభ్యులు, వివిధ ట్రస్ట్ సభ్యులు, యజమానులు సేవ భావ దృక్పథంతో దాతలు ముందుకు వచ్చి ఈ కార్యక్రమానికి సహకారాన్ని అందిస్తున్నారు. ఈ మధ్యాహ్న భోజనం వల్ల మార్చిలో జరగబోయే పబ్లిక్ పరీక్షలకు విద్యార్థిని, విద్యార్థులను సన్నద్ధం చేయడం కోసం, విద్యార్థుల్లో హాజరు శాతం పెంచడానికి ఎంతగానో దోహద పడుతుందని కళాశాల ప్రిన్సిపల్ విజయ దేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం పిపి మలహాల్ రావు,దాతలు అశోక్,కట్టే కోళ్ల కుమార్,కళాశాల అధ్యాపకులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శరవేగంగా సాగుతున్న కాకతీయ గ్రౌండ్ పునర్నిర్మాణ పనులు



**భూపాలపల్లి,(జనంసాక్షి):** భూపాలపల్లి ఏరియా సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ వారు సుభాష్ కాలనీలోని కె ఎల్ మహేంద్ర నగర్ కాలనీలో గల ఎండి కోటర్స్ ఉన్న కాకతీయ గ్రౌండ్కు గత కొన్ని రోజులు గా పునర్నిర్మాణం మరమ్మత్తులు పనులు గ్రౌండ్ లో ఓపెన్ జిమ్ , షటిల్ కోర్ట్, క్రికెట్ కోర్ట్, వాకింగ్ ట్రాక్, స్టేజి నిర్మాణం చేస్తున్నారు. సోమవారం నాడు జిఎం ఏ రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు సింగరేణి డీజీఎం రవికు మార్ తనిఖీ నిర్వహిస్తూ ఈ సందర్భంగా కాంట్రాక్టర్కు నిర్మాణంలో మార్పులు చేర్పులు నాణ్యతలో రాజీ లేకుండా నిర్మించాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ ఇంజనీర్ బాలరాజు, సివిల్ సూపర్వైజర్ శ్రావణ్ కుమార్, పరస శ్రీనివాస్, గ్రౌండ్ ఇంచార్జ్ సందీప్ పాల్గొన్నారు.

## టీబీ పరీక్షలు



**బోథ్ జనవరి 20(జనంసాక్షి):** మండలంలోని అందూర్ గ్రామములో సోమవారం గ్రామస్థులకు వైద్య సిబ్బంది టీబీ పరీక్షలు నిర్వహించారు.గ్రామాల్లో 36 మందికి పరీక్షలు నిర్వహించి శాంపిల్స్ తీసుకున్నట్లు సుపర్వైసర్లు దేవదాస్,సంధ్య తెలిపారు..కార్యక్రమంలో ఎచ్ఈ యశోద, ఏంఎల్ఎచ్పి శృతి,అర్చన,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే కఠిన చర్యలు

◆ డి.ఎస్.పి గడ్డం రామ్మోహన్ రెడ్డి



**కాటారం, జనవరి 20 (జనంసాక్షి) :** ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే చర్యలు తప్పవని కాటారం పోలీసులు హెచ్చరించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా కాటారం పోలీస్ స్టేషన్ లో కాటారం డిఎస్పి గడ్డం రామ్మోహన్ రెడ్డి, కాటారం సిఐ ఈఊరి నాగార్జున రావు, కాటారం ఎస్సై మ్యాక అభినవ్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రమాదాలు జరగకుండా డ్రైవర్లు అప్రమత్తంగా వ్యవహరించాలని వారు సూచించారు. పరిమితికి మించి వాహనాలలో ప్రయాణికులను చేరవేయవద్దని సూచించారు. డ్రైవర్లు తప్పనిసరిగా తమ వాహన డ్రైవింగ్ లైసెన్స్ లను, వాహన ధ్రువీకరణ పత్రాలను విధిగా వాహనాల వెంట అందుబాటులో ఉంచుకోవాలని పేర్కొన్నారు. పోలీసులకు వాహన తనిఖీలలో సహకరించాలని అన్నారు. వాహన చోదకులు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని పేర్కొన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతాయని వివరించారు. కాటారం ప్రధాన కేంద్రంగా మహదేవాపూర్ వైపునకు గల ఆటో డ్రైవర్లు, గంగారం, ధన్వాడ, జాదరావుపేట, గూడూరు అలాగే చింతకాని, కొత్తపెల్లి తదితర రూట్లలో గల ఆటో డ్రైవర్లను పిలిపించి వారికి రోడ్డు భద్రత నియమ నిబంధనలను వివరించారు. రోడ్డు భద్రత నియమ నిబంధనలను అతిక్రమించిన యెడల చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం కాటారం పోలీస్ స్టేషన్ నుంచి ఆటో ర్యాలీని నిర్వహించారు. అంబేద్కర్ కూడలి వరకు నిర్వహించిన ర్యాలీలో పోలీసు అధికారులు పాల్గొన్నారు. ఆటో డ్రైవర్లు సంయమనంతో వ్యవహరించాలని, ప్రయాణికుల పట్ల మర్యాదగా వ్యవహరించాలని సూచించారు. అనుమానిత వ్యక్తులను వాహనాలలో ఎక్కించుకోవద్దని హెచ్చరించారు. అనుమానిత వ్యక్తులు గ్రామాల్లో సంచరించినట్లయితే 100 నెంబర్‌కు డయల్ చేసి వివరాలు తెలియజేయాలని కోరారు. వివరాలను గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లతోపాటు శిక్షణ ఎస్ఐ హేమలత, సివిల్, సిఆర్పిఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు అందజేస్తాం

◆ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్ వెల్లడి



**కాటారం, జనవరి 20(జనంసాక్షి):** అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందజేస్తామని మంథని శాసనసభ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్ వెల్లడించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందజేసే కార్యక్రమాన్ని సమర్ధవంతంగా, పారదర్శకంగా చేపడుతోందని వివరించారు. గత పదేళ్లుగా కొత్తగా రేషన్ కార్డులు గత ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో ఏర్పడ్డ సంక్షోభం నుంచి, ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత అందజేస్తున్న రేషన్ కార్డుల ప్రక్రియలో కొంతమేరకు జాప్యం జరుగు తున్నప్పటికీ, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందజేస్తామని ఆయన పేర్కొ న్నారు . రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తంకు మార్ రెడ్డి, స్థానిక శాసనస భ్యులు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మార్గదర్శకాల మేరకు అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందజేసే బాధ్యతను ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త భుజస్కం దాలపై వేసుకొని పేద బడుగు బలహీన వర్గాలకు చేయూత నిచ్చేందుకు కంకణ బద్దు లైమై ఉన్నామని స్పష్టం చేశారు. కొంతమంది ప్రభుత్వంపై దుష్ప్రచారం చేయడం తగదని పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలు చేపడుతు న్నప్పుడు కొంతమేరకు ఆలస్యం జరిగినప్పటికీ, అర్హులైన వారి ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా చేపట్టి అందరికీ సమన్యాయం చేస్తామని ఆయన వివరించారు. సామాజిక మాధ్యమాల్లో వస్తున్న దుష్ప్రచా రాన్ని ప్రజలు నమ్మవద్దని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాలకు ఆపద్బాం ధవులుగా, అండ దండగా ఉంటామని మరొక్కసారి విస్పష్టంగా వెల్లడిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు.

# పర్మినెంట్ చేయాలని అర్టీజన్ కార్మికుల దీక్ష

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌లో అర్టీజన్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరుతూ సోమవారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. తెలంగాణ విద్యుత్ అర్టీజన్ కార్మికుల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు కెటిపిపి జెఎసి చైర్మన్ కన్వీనర్ అల్లం ఓదెలు, బీరెల్లి రాజు ల ఆధ్వర్యంలో రాష్ట్ర జెఎసి చైర్మన్ కె. ఈశ్వర్ రావు చేతుల మీదుగా విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల రిలే నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోర్టు పర్మినెంట్ చేసుకొమ్మని విద్యుత్ సంస్థలకు చెప్పినప్పటికి పర్మినెంట్ చెయ్యడంలేదని, గత ప్రభుత్వం అసంబ్లీ లో లెక్కలు చూపించింది కానీ, పర్మినెంట్ చెయ్యలేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం గతంలో పాదయాత్రల సందర్బంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి, విద్యుత్ శాఖ మంత్రి అధికారంలోకి రాగానే పర్మినెంట్ చేస్తామని చెప్పారని తెలిపారు. ప్రభుత్వం కొలువుతీరి సంవత్సరం దాటిందని, మేము దరఖాస్తు పెట్టిన పట్టించుకోవడంలేదని పేర్కొన్నారు. కాబట్టి విద్యుత్ ఆర్టిజన్ కార్మికులందరం కలిసి రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వానికి, డిపార్మెంట్ కు శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. వర్క్ కు ఆటంకం కలుగకుండా, సంస్థకు నష్టం కలుగకుండా రిలేనిరాహార దీక్షలు చేస్తున్నామని, ప్రభుత్వం స్పందించి పూర్తిస్తాయి పర్మినెంట్ చేయాలని విన్నవించారు. ఈ రిలే నిరాహార దీక్షలకు బి.ఎం.ఎస్., కెటిపిపి రిజినల్ అధ్యక్షులు కొండా శ్రీనివాస్, వివిధ నాయకులు చిలువేరు మల్లయ్య, కోల శ్యాం తదితరులు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో ఆర్టిజన్ కార్మికులు బానోతు నరసింహ, థామ్సన్ జగ్గారావు, రామనాయక్, రగోత్తం రెడ్డి, బాలు, భీమా నాయక్, మంజు నాయక్, రవిందర్, రమేష్, , కుమారస్వామి, హేమ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆమె కళ్ళు సజీవం

◆ నేత్రదాత డోలి కృష్ణవేణి



**బెల్లంపల్లి, జనవరి 20, (జనంసాక్షి) :** బెల్లంపల్లి పట్టణానికి చెందిన డోలి కృష్ణవేణి అనారోగ్యంతో సోమవారం ఉదయం హైదరాబాద్ లోని బసవతారకం కాన్సర్ ఆసుపత్రిలో మృతి చెందగా ఆమె భర్త డోలి సుధీర్, కుటుంబ సభ్యులు పుట్టెడు దుఃఖంలోను ఇద్దరు అందులకు కంటి చూపుని అందించాలి అనే సద్దుదేశంతో నేత్రదానానికి ముందు కు వచ్చారు. నేత్రదాత మరిది జనహిత సేవా సమితి సభ్యుడు డోలి సుకుమార్ జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ కు తెలపడంతో సదాశయా ఫౌండేషన్ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్ సహకారంతో వాసన్ ఐ బ్యాంక్ కిరణ్ హైదరాబాద్ లోని బసవతారకం కాన్సర్ ఆసుపత్రిలో నేత్రాలను సేకరించారు. నేత్రదాత దంపతులు డోలి కృష్ణవేణి – సుధీర్ దంపతులు తెలంగాణ మలి దశ ఉద్యమంలో చురుగ్గాపాల్గొని జైలుకు కూడా వెళ్లడం విశేషం. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ డోలి కృష్ణవేణి మరణం బాధాకరమని పుట్టెడు దుఃఖంలోను ఇద్దరి అందులకు కంటి చూపు అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమని, నేత్రదానానికి సహకరించిన కృష్ణవేణి భర్త డోలి సుధీర్, పిల్లలు ధర్మ తేజ, స్మరణ్ తేజ, కుటుంబ సభ్యులకు, జనహిత సభ్యుడు డోలి సుకుమార్, సదాశయా ఫౌండేషన్ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, వాసన్ ఐ బ్యాంక్ కిరణ్ కు కృతజ్ఞతలు తెలిపారు. నేత్రదాత డోలి కృష్ణవేణి స్ఫూర్తితో బెల్లంపల్లి పరిసర ప్రాంత ప్రజలు మరణానంతరం నేత్రాలని బూడిద పాలు చేయకుండా ప్రతి ఒక్కరు నేత్ర, అవయవ దానం కోసం అవగాహన పెంచుకుని నేత్ర, అవయవ, శరీర దానానికి ముందుకు రావాలని కోరారు.

# సర్వేలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

◆ ఆర్డిఓ ఎన్.రవి



**రేగొండ,జనవరి 20(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సర్వే ప్రతిష్ఠాత్మకంగా చేపట్టాలని భూపాలపల్లి ఆర్డిఓ ఎన్.రవి అన్నారు.సోమవారం మండలంలోని పోచంపల్లిలో జరుగుతున్న సర్వేను ఆకస్మిక తనిఖీ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న రేషన్ కార్డులు,రైతు భరోసా,ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లపై జరుగుతున్న సర్వేపై ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. సర్వేలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని అధికారులను హెచ్చరించారు.వారి వెంట మండల తహసిల్దార్ శ్వేతా రావు,ఎంపీడీవో వెంకటేశ్వరరావు,ఏవో వాసుదేవ రెడ్డి,ఏఈఓ ప్రవళిక, జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్,పంచాయతీ కార్యదర్శి జ్యోతి,రికార్డు అసిస్టెంట్ రవీందర్, ఫీల్డ్ అసిస్టెంట్ నిర్మల, కారోబర్ పూర్ణచందర్ లు ఉన్నారు.

# అర్హుల ఎంపికపై పారదర్శకత పాటించాలి

◆ తహసిల్దార్ శివరాజు



**ఖానాపూర్, జనవరి 20 (జనంసాక్షి) :** ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన నాలుగు పథకాల అర్హుల ఎంపిక విధానంలో పారదర్శకత పాటించాలని తహసిల్దార్ శివరాజు అన్నారు. సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో మండలంలోని ప్రత్యేక అధికారులు, పరిశీలకులతో ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సభల నిర్వహణ, పథకాల సర్వే విధివిధానాలపై పూర్తి దిశా నిర్దేశం చేశారు. అలాగే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు పరచదలుచుకున్న నాలుగు పథకాల సర్వేలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సునీత, ఎంపీఓ రత్నాకర్ రావు, సిడిపిఓ సరిత, తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి పలువురు ఆర్థిక సాయం



**స్టేషన్ ఘన్పూర్, జనవరి 20,(జనంసాక్షి):** మండలంలోని తాటికొండ గ్రామంలో బూస కృష్ణమూర్తి మృతి చెందడంజరిగింది. ఈ సందర్భంగా ముదిరాజ్ కుల యువకులు, కులం చిట్టి ఏజెంట్లు నారబోయిన శ్రీనివాస్( కొమురయ్య), నారబోయిన రాజు, యార రాజారాం,మావురాపు మహేష్ ఆధ్వర్యంలో సోమవా రం బుస్సా కృష్ణ మూర్తి కుటుంబాన్ని పరామర్శించి, 3 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్ర మంలో పండుగ బద్రి, పండుగ రవి, పర్ష రాజు, నరబో యిన పెరమాండ్లు, డ్యాగల సాంబరాజు, గుర్రం రాజు, పండుగ కనకయ్య,నారబోయిన వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా బూస కృష్ణమూర్తి కుటుంబానికి మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి 5 వేల రూపాయలు, సౌమిత్రి రంగాచార్యులు కుమారుడు వెయ్యి రూపాయలు, తాటికొండ మేస్త్రి సంఘం ఆధ్వర్యంలో 5 వేల రూపాయలు అందజేశారు.

# శారీరక శ్రమ చేయడం వల్ల శరీరం ఆరోగ్యంగా ఉంటుంది

◆ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్



**మహబూబాబాద్ బ్యూరో,(జనంసాక్షి):** శారీరక శ్రమ చేయడం వల్ల శరీరం ఆరోగ్యంగా ఉంటుందని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్ అన్నారు. సోమవారం నెహ్రూ యువ కేంద్రం వారి ఆధ్వర్యంలో 18 మరియు 20వ తేదీలలో మహబూబాబాద్ పట్టణంలోని నూకల రామచంద్రారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహబూబాద్ క్రీడ ప్రాంగణంలో నిర్వహించిన బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్ గెలుపొందిన యువతకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బి మురళి నాయక్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి తన దైనందిక జీవితంలో ఆటలాడడం అలవర్చుకోవాలని అప్పుడు మాత్రమే శారీరకంగా దృఢంగా వ్యక్తులు తయారవుతారని శారీరక శ్రమ చేయకుంటే ఆరోగ్యం అనేక అనారోగ్యాలకు దారి తీయడానికి అవకాశం ఉంటుందని కావున ప్రతి దైనందిన జీవితంలో కొన్ని గంటలు ఆటలకు కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర చత్రపతి శివాజీ యూత్ అధ్యక్షులు అచ్చ సుజిత్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్ కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బిజెపి మండల అధ్యక్షుడిగా సట్ల వెంకటరమణ గౌడ్



**స్టేషన్ ఘన్పూర్, జనవరి 20 , (జనంసాక్షి) :**భారతీయ జనతా పార్టి (బిజెపి) స్టేషన్ ఘణపూర్ మండలం నూతన అధ్యక్షుడిగా మండలం లోని ఇప్పగూడెం గ్రామానికి చెందిన సట్ల వెంకటరమణ గౌడ్ ఎన్నిక కావడం జరిగిందని బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత రెడ్డి తెలిపారు. ఈ సంద ర్భంగా భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికల పోటీలో గెలుపొంది రెండోసారి అధ్యక్ష పదవి చేపట్టిన సట్ల వెంకటరమణ గౌడ్ కు సోమ వారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్ని కైన బిజెపి మండల అధ్యక్షుడు సట్ల వెంకటరమణ గౌడ్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో బిజె పి పార్టీని బూత్ స్థాయినుండి బలోపేతం చేస్తూ కార్యకర్తలకు అందు బాటులో వుంటానని అన్నారు. తన బాద్యతను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తా నని చెప్పారు. తనకి ఈ అవకాశం కల్పించి సహకరించిన జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఆరుట్ల దశమంత్ రెడ్డి , రాష్ట్ర ఉపా ధ్యక్షులు గుండె విజయరామరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఊడుగుల రమేష్ , పెరుమాల్ల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శులు సౌడ రమేష్,శివరాజ్ యాదవ్, పార్లమెంట్ కో-కన్వీనర్ ఇనుగాల యుగంధర్ రెడ్డి, నియోజ కవర్గకన్వీనర్ ఐలోని అంజిరెడ్డి,దళితమోర్చా జిల్లా అధ్యక్షుడు ప్రదీప్ , మహిళా మోర్చా అధ్యక్షురాలు కత్తుల లక్ష్మి, నాయకులు సోమిడి వెంక ట్ రెడ్డి, క్రిష్ణమూర్తి, బూర్ల విష్ణు,కొలనుపాక శరత్, రాజేష్ రెడ్డి, తన కు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# ఆత్మీయత సేవా సొసైటీ ఆధ్వర్యంలో అన్నదానం



**భూపాలపల్లి, జనవరి 20 (జనంసాక్షి):** ఆత్మీయత సేవా సొసైటీ ఆధ్వర్యంలో భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో గల సుభాష్ కాలనీలోని అమృత వర్షిణి వృద్ధాశ్రమములో, కలెక్టర్ రేట్లో జూని యర్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్న కొత్తపల్లికి చెందిన తరాల గోమతి రమేష్ గార్ల కుమారుడు తరాల శ్రీతన్ నంద పుట్టినరోజు సందర్బంగా "అన్నదానం" చేశారు. ఈ సందర్బంగా ఆత్మీయత సేవా సొసైటీ అధ్యక్షులు బయ్యన మహేందర్ మాట్లాడు తూ బాబుకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి వారి తల్లిదండ్రులను అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు ముందు ముందు మరెన్నో చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో తరాల గోమతి రమేష్ , తరాల శ్రీతన్ నంద, ఆర్యన్,ఆశ్రమ వ్యస్థాపక అధ్యక్షులు కుసుమ శ్యామ్ ప్రసాద్ , తదితరులు పాల్గొన్నారు.

# మహిళా కార్పొరేటర్ల క్రీడా పోటీలను ప్రారంభించిన మేయర్ కమిషనర్

- బల్దియా ఇండోర్ స్టేడియంలో మహిళా కార్పొరేటర్లకు క్రీడా పోటీలు
- ఉత్సాహం గా పాల్గొన్న మేయర్ కమిషనర్ కార్పొరేటర్లు







**వరంగల్ ఎంజీఎం, జనవరి 20 (జనంసాక్షి):** గణతంత్ర దినోత్సవా న్ని పురస్కరించుకొని బల్దియాకు చెందిన మహిళా కార్పొరేటర్ లకు ఏర్పాటు చేసిన క్రీడా పోటీలను నగర మేయర్ గుండు సుధారాణి కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడేలు సోమవారం ఇండోర్ స్టేడి యంలో సంయుక్తంగా ప్రారంభించి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడలను ప్రోత్సహించడానికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ క్రీడా పాలసీ రూపొందిం చడానికి చర్యలు చేపడుతున్నారని ఇటీవల రాష్ట్ర వ్యాప్తం గా సి ఎం కప్ పేరుతో గ్రామీణ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు వివిధ క్రీడాం శాల్లలో పోటీలను నిర్వహించారని ప్రతి సం.గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బల్దియా తరపున మహిళా కార్పొరేటర్లకు బ్యాడ్మిం టన్ చేస్ క్యారమ్స్ టగ్ ఆఫ్ వార్ కబడ్డీ మ్యూజికల్ చైర్ తదితర క్రీడాంశాల్లలో పోటీలతో పాటు పురుష కార్పొరేటర్లకు క్రికెట్ పోటీ లు నిర్వహిస్తున్నామని అంతే కాకుండా బల్దియాకు చెందిన మహిళా ఉద్యోగులు సిబ్బందితో పాటు మీడియా ప్రతినిధులు కాంట్రాక్టర్లు లకు కూడా క్రికెట్ పోటీల్లో పాల్గొనేలా పోటీలు నిర్వహిస్తున్నామని జీ డబ్ల్యు ఏంసి తరపున అందరినీ కలుపుకొని క్రీడా పోటీల్లో భాగస్వా ములను చేస్తూ ఒక ఫ్యామిలీ గా క్రీడా స్ఫూర్తి ని చాటేలా పోటీలు నిర్వహిస్తున్నామని మేయర్ అన్నారు.ఈ సందర్భంగా మహిళా కార్పొ రేటర్లు కమిషనర్ మేయర్ లు బ్యాడ్మింటన్ మ్యూజికల్ చైర్ పోటీల్లో పాల్గొన్నారు. ఈ క్రీడల తో పాటు రెండు జట్లుగా ఏర్పడిన మహిళా కార్పొరేటర్లు టగ్ ఆఫ్ వార్ కబడ్డీ పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నా రు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు అరుణ కుమారి జన్ను శిభారాణి, పల్లం పద్మ గుండు చందన గుజ్జుల వసంత, రాధికా రెడ్డి, శిరీష, రమా, తేజస్వి, విజయ శ్రీ, రజాలి, జక్కుల రజిత, దివ్యరాణి, జలగ ం అనిత, మనసా రాంప్రసాద్, ఇమ్మడి లోహిత తో పాటు డి ఎఫ్ ఓ శంకర్ లింగం, టిపిఓలు రజత, రోజారెడ్డి, సుమన, పాల్గొన్నారు.

# నిర్దేశించిన లక్ష్యాలను వైద్య సిబ్బంది సకాలంలో పూర్తి చేయాలి

- డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రకాశ్



చెన్నారావుపేట, జనవరి 20(జనం సాక్షి): వైద్య సిబ్బంది నిర్దేశించిన లక్ష్యాలను సకాల ంలో పూర్తి చేయాలని డిప్యూటి డిఎంహె చ్ఓ డాక్టర్ ప్రకాశ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించి పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా వ్యాక్సిన్ నిలువ ఉండే రిఫ్రిజిరేటర్ ను పరిశీలించి చంటి పిల్లలకు సకాలంలో టీకాలు వేయించాలని సూచించారు. ఫార్మసీలో ఎప్పటికప్పుడు మందుల నిల్వలను చూసుకొని ఇండెంట్ పెట్టి తెప్పించాలని ఫార్మసిస్టును ఆదేశించారు. సిబ్బంది కూడా ప్రతిరోజు సమయ పాలన పాటించాలన్నారు. అలాగే గ్రామాలలోని ప్రజలకు వైద్య సిబ్బంది ఎల్లవేళలా అందుబా టులో ఉంటూ తమ వైద్య సేవలను అందించాలన్నారు. విధుల పట్ల ఎవరు నిర్లక్ష్యం చేయవ ద్దని నిర్లక్ష్యం చేసినట్లయితే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమ ంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ సరోజ, సిహెచ్ఓ భద్రయ్య, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జనంసాక్షి క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంపీడీవో విజయశ్రీ



**స్టేషన్ ఘన్పూర్, జనవరి 20, (జనంసాక్షి) :** డివిజన్ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ంలో 2025 జనంసాక్షి నూతన క్యాలెండర్ ను సోమవారం రోజున ఎంపీడీవో విజయశ్రీ ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో విజ యశ్రీ మాట్లాడుతూ పత్రికలు అనేవి ప్రభుత్వ పథకాలను పత్రికల ద్వారా ప్రజలకు తెలియ ప రుస్తూ ప్రజా సమస్యలను పత్రికల ద్వారా ప్రభుత్వా నికి తెలియపరుస్తూ వారధిగా నిలవాలని అన్నారు. వాస్తవాలను ప్రచురించినప్పుడు మాత్రమే పత్రికలు ప్రజాదారణ పొందుతాయని తెలిపారు. అన్ని రంగాల్లో ముందుండి జర్నలిస్టులు ప్రజా సమస్యలు వెలికి తీయడంతో పాటు, అవినీతికి తావు లేకుండా నిజాన్ని నిర్భయంగా రాయాలన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరిం చేందుకు జర్నలిస్టులు ముందుండాలనిఅన్నారు. ప్రజా సమస్యల తర్వాత పరిష్కారం కోసం పోరాడే పత్రిక జనం సాక్షి అని అన్నారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం లో ఎంపీఓ నర్సింగారావు, సీనియర్ అసి స్టెంట్ రమేష్, శివుని పెల్లి ఈవో, గ్రామ పంచాయతీ కార్యదర్శిల సంఘం మండల అధ్యక్షుడు తిరునగరి శ్రీకాంత్, పంచాయితీ కార్యదర్శి సంతోష్, జనం సాక్షి పత్రిక నియోజకవర్గ రిపోర్టర్ నారబోయిన గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# టీజీ సెట్ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



**పాలకుర్తి, జనవరి 20 (జనంసాక్షి) :** నాల్గవ తరగతి పూర్తి చేసిన విద్యారులు ఐదవ తరగతిలో ప్రవేశించేందుకు నిర్వహిస్తున్న టీజీ సెట్ వాల్ పోస్టర్ ను సోమవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రినిపాల్ స్వరూపతో కలిసి ఎమ్మెల్యే మామి డాల యశస్విని రెడ్డి ఆవిష్కరించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూవిద్యార్థులు ఐదవ తరగతిలో చేరేందు కు ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రవేశ పరీక్షకు ప్రతి విద్యార్థి కష్టపడి చదవాలని కోరారు. ప్రభుత్వం బడుగు, బలహీనవర్గాల విద్యార్థు లు చదువుకునేందుకు గురుకులను ఏర్పాటు చేసిందన్నారు. విద్యా ర్థుల తల్లి దండ్రులు కూడా చదువు పట్ల ప్రోత్సహించాలని సూచిం చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు రాజోలు విద్యార్థి ఎంపిక



**కురవి, జనవరి 20 (జనంసాక్షి):**జెడ్పీహెచ్ఎస్ రాజోలు పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థి ధారావత్ శివ ఈ నెల నాలుగవ తేదీన మహబూబాబాద్లో జరిగిన జిల్లా స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్లో ఇంగ్లీ ష్ మీడియం విభాగం నందు జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించి, ఈ నెల 21న హయత్ నగర్ హైదరాబాదులో జరిగే రాష్ట్ర సోషల్ టీచర్స్ ఫోరం నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్టులో పాల్గొనను న్నాడని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆళ్ల రవికుమార్ ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్బంగా గైడ్ టీచర్ కిషన్ మరియు ఉపాధ్యా యులు వెంకట్ రెడ్డి, దామోదర్, మోహన్, భీకు, సురేష్, రవికుమార్, రాజేశ్వరి ,వసంత, కాశీనాథ్, భవాని, సతీష్ కుమార్, కిరణ్ కుమార్, నరేష్, ప్రభాకర్ లు విద్యార్థినీ అభినందించారు.

# ఉపాధ్యాయుల నిరసన



**పాలకుర్తి, జనవరి 20(జనంసాక్షి) :** రంగారెడ్డి జిల్లా, తుక్కుగూడ జెడ్పీఉ న్నత పాఠశాల ప్రధానో పాధ్యాయుడు రాములుపై మతోన్మాత శక్తులు దాడి చేయడాన్ని ఖండిస్తూ సోమవారం విరామ సమయంలో జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు మండలంలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు నల్ల బ్యా డ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డీటీఎఫ్ మండల కార్యదర్శి దేవగిరి సూర్య ప్రకాష్, టీపీటీఎస్ మండల కారదర్శి పోగు వెంకటనర్సయ్య మాట్లాడుతూ తుక్కుగూడ ప్రధానోపాధ్యాయులు రాములుపై మూక దాడులు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపా రు. ఉపాధ్యాయులపై దాడి చేయడం ఆమానుష మన్నారు, ఈ కార్యక్రమంలో శోభరాణి, రమేష్, నర్సింహమూర్తి, ఉప్పలయ్య, తదితరులు ఉన్నారు.

# పేదలంతా హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాలి

◆ సూడి కృష్ణారెడ్డి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు






**గోవిందరావుపేట,(జనంసాక్షి) :**ఘనంగా సుందరయ్య నగర్ 3వ వార్షికోత్సవం పేదలు ఇండ్ల స్థలాల కోసం ఐక్యంగా ఉద్యమించాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం పసర గ్రామంలోని సుందరయ్య నగర్‌లో మూడవ వార్షికోత్సవ సభ కదారి నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి హాజరై మాట్లాడుతూ సుందరయ్య నగర్‌లో మూడవ వార్షికోత్సవం జరుపుకోవడం సంతోషదాయకమని అన్నారు. పేదలందరూ పట్టాలు సాధించేంతవరకు పోరాడాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఎన్నికలకు ముందు పేదలందరికీ ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీని విస్మరించారని మండిపడ్డారు. ప్రభుత్వ భూమిలో ఇల్లు నిర్మించుకున్న ప్రతి ఒక్కరికి ఇంద్రమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కాలనీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని రోడ్లు మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరారు. అనంతరం మూడవ సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేసి సుందరయ్య నగర్ వాసులు సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ర్యాలీగా వెళ్లి గ్రామపంచాయతీ ముందు ఆందోళన చేశారు. కాలనీలో ఇల్లు నిర్మించుకున్న ప్రతి ఒక్కరి ఇంటిని గ్రామపంచాయతీలో నమోదు చేసి ఇంటి నెంబర్ ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి బిరెడ్డి సాంబశివ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి పొదిల్ల చిట్టిబాబు, జిల్లా కమిటీ సభ్యులు గొంది రాజేష్ మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి మండల కమిటీ నాయకులు అంబాల మురళి, ఉపేంద్ర చారి, సూర్యనారాయణ, సప్పిడి ఆదిరెడ్డి జిట్టబోయిన రమేష్, కందుల రాజేశ్వరి, మంచాల కవిత, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి కారం రజిత, గ్రామ కమిటీ నాయకులు వల్లపు రాజు, మచ్చ సువర్ణ ,సంకినేని రాజేశ్వరి, గండు రాంబాబు, సామ సమ్మక్క, శ్రీరామోజు సువర్ణ ,ఆంజనేయులు, సులోచన, శారద, ఎండి సిరాజ్, ఇలియాస్, తదితరులు పాల్గొన్నారు. ..

# సింగపూర్‌లో సీఎంను కలిసిన పాలకుర్తి వాసి



**పాలకుర్తి, జనవరి 20 (జనంసాక్షి) :**సింగపూర్ పర్యటనలో ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని పాలకుర్తి వాసులు మర్యాద పూర్వకంగా కలిశారు. సింగపూర్‌లో ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. సింగపూర్‌లోని మెరీనా బేసాండ్స్ హోటల్లో పాలకుర్తి నియోజకవర్గానికి చెందిన ఐటీ ఉద్యోగి రాపోలు నాగానంద్, ఆయన భార్య లావణ్యలు సీఎంను కలిశారు. రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడంలో భాగంగా సీఎం సింగపూర్ పర్యటనలో ఉండగా నియోజకవర్గానికి చెందిన నాగానంద్ దంపతులు కలవగా ఐటీ అభివృద్ధికి తెలంగాణలో చేపట్టాల్సిన చర్యలపై సీఎం అడిగి తెలుసుకున్నారు. ఎన్నారైలు స్వరాష్ట్ర అభివృద్ధికి సహకారం అందించాలని, పుట్టిన గడ్డకు చేయూత అందించడంలో ఎన్నారైల తోడ్పాటు మరువలేనిదని సీఎం తెలిపారు. సింగపూర్‌లో సీఎంను కలవడం ఆనందంగా ఉందని నాగానంద్ దంపతులు అభిప్రాయపడ్డారు.

# నెక్కొండలో మహాలక్ష్మి పూజ స్టోర్ ప్రారంభం

◆ ముదిరాజులు ఆర్థికంగా ఎదగాలి ◆ ముఖ్య అతిథిగా హాజరైన మెపా రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్



**నెక్కొండ,జనవరి 20 (జనంసాక్షి) :** నెక్కొండ మండల కేంద్రం మెయిన్ రోడ్‌లో దుండి అశోక్ ముదిరాజ్ మహ లక్ష్మి పూజ స్టోర్‌ను సోమవారం మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తెలంగాణ) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిరుత వెంకటేశ్వర్లు ముదిరాజ్‌లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ వాణిజ్య వ్యాపార రంగంలో ముదిరాజ్‌లు అభివృద్ధి చెంది,ఆర్థికంగా అభివృద్ధి చెందాలని,ముదిరాజ్ బిడ్డలకు మెపా ఎల్లవేళలా అండగా ఉంటుందని, వీరికి పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, కొబ్బరికాయ కొట్టి ఆశీర్వదించారు. అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు చిరుత వెంకటేశ్వర్లు ముదిరాజ్ మాట్లాడుతూ కష్టమర్లకు సరళమైన ధరలలో పూజా సామాగ్రిని అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో దుండి హరీష్. శ్రీకాంత్,అజయ్, పాల్గొన్నారు.

# ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు

◆ జాతీయ రహదారిపై గుంతలను స్వచ్ఛందంగా పూడ్చిన పోలీసులు

◆ ప్రజల నుండి అభినందనలు వెల్లువ : ఎస్సై తాజుద్దీన్





**ఏటూరునాగారం, జనవరి 20(జనంసాక్షి) :** ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ముందస్తు చర్యల్లో భాగంగా ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపిఎస్ ఆదేశాల మేరకు, సిఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు, స్థానిక ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది 163వ జాతీయ ప్రధాన రహదారిపై ఐటీడీఏ క్రాస్,చెక్ పోస్ట్ క్రాస్, పివో గెస్ట్ హౌస్ క్రాస్, మూల మలుపుల వద్ద ప్రమాదకరంగా ఏర్పడిన పెద్ద పెద్ద గుంతలను సోమవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పూడ్చి వేయడం జరిగింది. ఈ 163వ జాతీయ రహదారి గుండా నిత్యం భారీ వాహనాలు ఇసుక లారీలు, ప్రయాణిస్తుండడంతో నిత్యం ప్రధాన రహదారిపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడుతున్నాయి. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నేటికీ నాలుగు పర్యాయాలు ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలను స్వచ్ఛందంగా పూడ్చి వేయడం జరిగిందన్నారు. పోలీస్ శాఖ నిరంతరం ప్రజా రక్షణ ధ్యేయంగా, పనిచేయడం జరుగుతుందన్నారు. పోలీసుల సేవలను ప్రజలు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు నిరుపేదలకు పథకాలు అందేలా ప్రభుత్వం కృషి

◆ ఎంపీడీవో డాక్టర్ లెక్కల అరుంధతి



**వరంగల్ ప్రతినిధి, జనవరి 20 (జనంసాక్షి)** :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నాలుగు ప్రజా సంక్షేమ పథకాలలో అర్హులైన పేదలు నిరుపేదలకు అందేలా అధికార యంత్రాంగం కృషి చేస్తుందని దుగ్గొండి ఎంపీడీవో డాక్టర్ లెక్కల అరుంధతి అన్నారు. సోమవారం వరంగల్ జిల్లా తొగర్రాయి గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయడానికి క్షేత్రస్థాయిలో పరిశీలించి పేదలతో వివరాలు సేకరించారు,. ఈ సందర్భంగా ఎంపీడీవో అరుంధతి మాట్లాడుతూ అర్హులైన పేదలకు పథకాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అర్హులైన వారిని ఎంపిక చేయడానికి గ్రామ సభల్లో ప్రకటిస్తారని ఆమె తెలిపారు. పేదలకు అన్యాయం జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అన్నారు. ఈనెల 21 నుండి 24వ తేదీ వరకు జరిగే గ్రామసభల్లో ప్రభుత్వ పథకాలపై అర్హులైన పేదలు హాజరై విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈజిఎస్ ఏపీవో శ్రీనివాస్ గ్రామ కార్యదర్శి శివ, ఏఈఓ, అధికారులు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి యువకుడి ఆత్మహత్య



**చెన్నారావుపేట, (జనంసాక్షి):** పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని లింగా పురం గ్రామంలో సోమవారం వెలుగులోకి వచ్చింది. ఇదే గ్రామానికి చెందిన ఓరుగంటి రత్నాకర్ (30) అనే యువకుడు ఆర్థిక ఇబ్బందు లతో మద్యానికి బానిస అయ్యాడు. నిత్యం మద్యం తాగుతుండడంతో కుటుంబ సభ్యులు డిసెంబర్ 30వ తేదీన మందలించారు. దీంతో మనస్థాపానికి గురైన అతను ఇంట్లో పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నం చేసుకున్నాడు. వెంటనే కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఎంజీఎం ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమ వారం మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి తండ్రి ఓరుగంటి కుమా రస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చెన్నారావుపేట ఎస్ఐ రాజేష్ రెడ్డి తెలిపారు.

# మృతుడు రాజు కుటుంబాన్ని పరామర్శించి నివాళులర్పించిన మాజీ ఎంపీపీ



**ఖానాపురం, జనవరి 20 (జనంసాక్షి) :**ఖానాపురం మండలం బుధరావుపేట గ్రామానికి చెందిన ఇనుగుర్తి శీను పెద్ద కుమారుడు ఇనుగుర్తి రాజు అనారోగ్యంతో మృతి చెందగా మృతుడి కుటుంబాన్ని స్థానిక మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.సోమవారం మృతుడి కుటుంబాన్ని మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నరసయ్య మాజీ ఎంపీటీసీ సభ్యులు షేక్ సుభాన్ బి మౌలానా, ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ మాజీ అధ్యక్షులు నేలమారి నాగరాజు మాజీ వార్డు సభ్యులు సోమరుపు మనమ్మ రవి షేక్ జమాల్ , మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బత్తిని శాంతి కుమార్, కార్మిక శాఖ అధ్యక్షులు చెరిపాక శీను, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొల్లం వీరస్వామి, చెరిపాక యాకయ్య, ఎస్.కె జానీ బత్తిని రుద్రయ్య చెడుపాక స్వామి, చెడిపాక వెంకన్న మల్లెపాక సతీష్ తదితరులు వారి కుటుంబాన్ని పరామర్శించారు.

# గిరిజనులకు నూతన దుప్పట్లు పంపిణీ చేసిన

◆ పసర ఎస్సై ఎ. కమలాకర్



**గోవిందరావుపేట,(జనంసాక్షి):**మండలంలోని ప్రాజెక్ట్ నగర్ గుత్తి కోయ గిరిజనులకు ఎస్పీ శబరీష్ ఆదేశాల మేరకు స్థానిక ఎస్సై ఏ. కమలాకర్ సోమవారం నూతన దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ కమలాకర్ మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వ్యక్తులకు సహకరించడం, ఆశ్రయం కల్పించడం చట్టరీత్యా నేరమని, సంఘ వ్యతిరేక శక్తులకు సహకరించి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దన్నారు. గూడెంలోకి అనుమానాస్పదంగా కొత్త వ్యక్తులు సంచరించినట్లయితే తమకు సమాచారం అందించాలని అన్నారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని వారికి తగిన పారితోషకం అందిస్తామని పస్రా ఎస్సై ఏ. కమలాకర్ తెలిపారు.

# తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం బ్రాంచి సెక్రటరీగా బాసనపల్లి కుమారస్వామి



**భూపాలపల్లి, జనవరి 20 (జనంసాక్షి):**భూపాలపల్లి ఏరియా నందు ఆదివారం నాడు తెలంగాణా బొగ్గు గని కార్మిక సంఘం కార్యాలయంలో అధ్యక్షులు మీర్యాల రాజిరెడ్డి ఆదేశాల అనుసారం ఏర్పాటుచేసిన సమావేశంలో బ్రాంచి ఉపాధ్యక్షులు బడితల సమ్మయ్య మా ట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా యూనియన్‌లో చురుగ్గా పాల్గొంటూ ఇచ్చిన ప్రతి ఆదేశాన్ని పాటిస్తూ నిస్వార్థ ంగా క్రమశిక్షణతో రెండు పర్యాయాలు కేటీకే 6వ గనిలో పిట్ సెక్రెటరీగా పని చేసిన బాషనపల్లి కుమార్ (వెల్డర్)ను ఇక ముందు కూడా సేవలు ఉపయోగించుకోవాలని టీబిజికేఎస్ బ్రాంచి సెక్రెటరీగా నియమించినట్లు ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా భాషనపల్లి కుమార్ మాట్లాడుతూ నా ఎన్నిక సహకరించిన యూనియన్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, ఉపాధ్యక్షులు బడితల సమ్మయ్యకూ అదేవిధంగా ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు, నాకు అభినందనలు తెలిపిన నా శ్రేయోభిలాషులకు నా కృతజ్ఞతలు. వచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకుని ముందు రోజుల్లో యూనియన్ ఎదుగుదలకు నా వంతు కృషి చేస్తానని అన్నారు, ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు నల్లబెల్లి సదానందం, కేంద్ర జాంట్ సెక్రెటరీ రత్నం అవినాశ్, కేంద్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ. దేవరకొండ మధు అన్నిగనుల పిట్ సెక్రెటరీలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యూపిటు తిమ్మరాయిన్ పహాడ్

- వరి నాట్లు వేస్తున్న ఉత్తరప్రదేశ్ వలస కూలీలు
- వ్యవసాయ పనులకు భలే డిమాండ్





**చెన్నారావుపేట, జనవరి 20 (జనంసాక్షి):** ఉత్తర ప్రదేశ్ (యుపి) వలస కూలీలు చెన్నారావుపేట మండలంలోని తిమ్మరాయిని పహాడ్ గ్రామానికి వలస వచ్చారు. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం నుండి 17 మంది వలస కూలీలు అక్కడ పనులు దొరకక పోవడంతో తెలంగాణ రాష్ట్రానికి వలస వచ్చినట్లు తెలిపారు. కూలీల కొరత కారణంగా చెన్నా రావుపేట మండలంలోని తిమ్మరాయిని పహాడ్ గ్రామానికి చెందిన కొండవీటి అంతయ్య తన వ్యవసాయ పొలంలో వరి నాట్లు వేయడా నికి పిలిపించాడు. దీంతో సోమవారం ఉత్తర ప్రదేశ్ కు చెందిన (ఆడ, మగ) మొత్తం 17 మంది వలస కూలీలు వ్యవసాయ పొలంలోకి దిగి వరి నాట్లను వేశారు. ఎకరానికి రూ.4 వేల 500 తీసుకొని వరి నాట్లు వేస్తున్నట్లు తెలిపారు. ఒక్క రోజు 5 ఎకరాల వరకు వరి నాట్లు వేస్తున్నామని ఐదు ఎకరాలకు రూ.22 వేల 500 సంపాదిస్తున్నట్లు ఉత్తర ప్రదేశ్ వలస కూలీలు తెలిపారు. గత కొద్ది రోజులుగా ఇక్కడే గది అద్దెకు తీసుకొని ఉంటున్నామని ప్రతిరోజు చుట్టుపక్కల ఉన్న రైతుల వ్యవసాయ భూముల వద్దకు వెళ్లి వరి నాట్లు వేయడానికి సిద్ధం చేసిన పొలాల్లోకి దిగి వరి నాట్లను వేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఉత్తర ప్రదేశ్ కు చెందిన వలస కూలీలు వరి నాట్లు వేస్తుండడంతో వారికి డిమాండ్ బాగా పెరిగింది. చుట్టుపక్కల గ్రామాల రైతులు వారి వద్దకు వచ్చి ముందే డబ్బులను చెల్లిస్తూ ప్రత్యేక వాహనాలలో తీసుకెళ్లి తమ పంట పొలాల్లో వరి నాట్లు వేయించు కుంటున్నారు.



**పనులు లేక వలస వచ్చాం**
**కార్తీక్, ఉత్తరప్రదేశ్ వలస కూలీ**

ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో పనులు లేక తెలంగాణ రాష్ట్రానికి వలస వచ్చాం. మొత్తం 17 మంది వరకు వలస వచ్చి ప్రతిరోజు వరి నాట్లను వేస్తున్నాం. ఒక్కరోజు ఐదు ఎకరాల వరకు వరి నాట్లను వేసి ఎకరానికి రూ.4 వేల 500 చొప్పున 5 ఎకరాలకు రూ.22 వేల 500 సంపాదిస్తున్నాం. ఇక్కడ వరి నాట్ల పనులకు డిమాండ్ బాగా ఉంది.

# ప్రధానోపాధ్యాయునిపై దాడని ఖండిస్తూ నల్ల బ్యాడ్జీలతో నిరసన



**మరిపెడ జనవరి 20 (జనంసాక్షి) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ ఉన్నత పాఠశా ప్రధానోపాధ్యాయులు శ్రీ రాములుపై జరిగిన దాడికి నిరసనగా రాష్ట్రంలో అన్ని ఉపాధ్యాయ సంఘాల పిలుపు మేరకు ఈరోజు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సీతారాంపురం నందు ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేయడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోత్ అర్జున్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా పిఆర్టీయూ మరిపెడ మండల ప్రధాన కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు సమాజంలో మార్గదర్శకులుగా ఉంటారని, విద్యార్థులకు విద్యాభివృద్ధిలో కృషి చేస్తూ ఉంటారని, సమాజంలోని రుగ్మతలను నిర్మూలించుటలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని అన్నారు. కాని కొందరు ఉపాధ్యాయులను మానసికంగా వేధించటం, శారీరకంగా హింసించడం సరి అయింది కాదని, శ్రీ రాములు ప్ర.ఉ గారిపై జరిగిన దాడిని సంఘ పక్షాన పూర్తిగా ఖండిస్తున్నామని, సమిష్టిగా ఉపాధ్యాయ సంఘాల పిలుపు మేరకు నేడు ప్రతి పాఠశాలలో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్నామని, ప్రభుత్వం బాధ్యులను గుర్తించి తగు చర్యలు తీసుకొని ఉపాధ్యాయులకు మనో ధైర్యాన్ని అందించాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మంగీలాల్,సందీప్,కవిత, ఆదిలక్ష్మి,సారిక తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయులపై జరిగిన దాడికి నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన



**మహదేవపూర్,జనవరి 20 (జనంసాక్షి)** :రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని తుక్కుగూడ జెడ్ పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు కంబాల రాములుపై జరిగిన దాడికి నిరసనగా మధ్యాహ్న భోజన సమయంలో మహాదేవపూర్ మండల ఎంఆర్సి ఎదుట వివిధ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపట్టినారు. ఈ సందర్భంగా డిటిఎఫ్ జిల్లా కన్వీనర్ బి. తిరుపతి రెడ్డి.మాట్లా డుతూ. ప్రధానోపాధ్యాయుని విధులకు భంగం కలిగించన వారిపై చట్టం కింద వారిని శిక్షిం చాలన్నారు. సభ్య సమాజం అంతా ముక్తకంఠంతో దాడిని ఖండించాలన్నారు. మహాదేవపూర్ మండల విద్యాశాఖ అధికారి బి.ప్రకాష్ బాబు. మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు పునరా వృతం కాకుండా దోషులను కఠినంగా శిక్షించాలన్నారు.పిల్లలలో ప్రవర్తనాపరమైన మార్పులు తీసుకురావడానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు.సమాజం సమాయత్తం కావాలన్నారు.ఈ కార్యక్రమంలో కొంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి.రాజిరెడ్డి,బాలికల ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు పి. సరిత ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆర్. తిరుపతిరెడ్డి, .కళ్యాణి.ఉర్దూ మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు,డి టి ఎఫ్ మండల శాఖఅధ్యక్షులు ఎం. మధు, పిఆర్టియు తెలంగాణ మండల శాఖ అధ్యక్షులు జి.రాజయ్య .పి ఆర్టియు జిల్లా కార్యదర్శి శంకర్ వివిధ పాఠశాలల ఉపాద్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రెండు రోజులపాటు నీటి సరఫరాకు అంతరాయం

- జనవరి 22న ముల్కనూరులో గ్రామసభ

**భీమదేవరపల్లి,జనవరి20,(జనంసాక్షి):**మిషన్ భగీరథ మ హ్మదాపూర్ ప్రధాన పంపుహౌస్ సబ్‌స్టేషన్‌కి విద్యుత్ సర ఫరా అవుతున్న పవర్ ట్రాన్స్ఫార్మర్ సామర్థ్యాన్ని పెంచుట కు, మరమ్మతులు చేయుటకు విద్యుత్ శాఖ ఈ నెల 26, 27 వరకు మరమ్మత్తులు, పనుల కారణ ంగా భీమదేవర పల్లి మండలానికి రెండు రోజులు నీటి సరఫరాలో అంతరాయం కలుగుతుందని మండల ప్రజలు సహకరించాలాని హుజురాబాద్ మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె.రామ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే ప్రత్యేక అధి కారి అధ్యక్షతన ఈ నెల 22 బుధవారం, ఉ. 9 గం. లకు ముల్కనూర్ గ్రామ పంచాయితి కార్యాలయంలో ఇందిర మ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డు లు, ఇందిరమ్మ ఇండ్లపై గ్రామ సభ సమావేశం ఏర్పాటు చేస్తు న్నట్లుపంచాయతీ కార్యదర్శి జంగంపూర్ణచందర్ఎ తెలి పారు.

# బహుజన నాయకుడు చెప్యాల ప్రభాకర్‌కు ఘన నివాళులు

- ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్



**భీమదేవరపల్లి,(జనంసాక్షి) :** మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన, ఉమ్మడి కరీంనగర్ జిల్లా బహుజన్ సమాజ్ పార్టీ మాజీ అధ్యక్షులు చెప్యాల ప్రభాకర్ జనవరి 14న పరమపదించినారని తెలుసుకొని మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ వారి స్వగృహానికి విచ్చేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బండ శ్రీనివాస్ మాట్లాడుతూ, కరీంనగర్ జిల్లాల్లో పల్లె పల్లెనా బహుజన సిద్ధాంతాన్ని , పూలే ఆలోచన విధానాన్ని, అంబేద్కర్ రాజ్యాధికార లక్ష్యాన్ని, కాన్సిరాం పని విధానాన్ని పునికి పుచ్చుకొని పేద ప్రజల్లో నిలిచిపోయిన బహుజన సామాజిక విప్లవ కెరటం ప్రభాకర్ 1997 లో మాన్య కాన్సిరాంతో సైకిల్ యాత్రలో పాల్గొని ఆ బాటను పునికి పుచ్చుకొని కరీంనగర్ వ్యాప్తంగా సైకిల్ యాత్రను చేపట్టినారు. 1999 హుజురాబాద్ నియోజకవర్గ బహుజన్ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసినారు. తదనంతరం తెలంగాణ మలిదశ ఉద్యమంలో ముందుండి ఉమ్మడి కరీంనగర్ జిల్లా జెఏసి కో కన్వీనర్ గా పనిచేస్తూ కోదండరాం యొక్క అడుగుజాడల్లో నడిచి తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి కీలకమైన పాత్ర వహించాడు. తర్వాత పూలమాలతో ప్రభాకర్ ఫోటోకి అలంకరించారు. ఈ కార్యక్రమంలో వేల్పుల రత్నం, కత్తెరమల్ల సదానందం , మోరే మధు, పల్లె సమ్మన్న, మిడిదొడ్డి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ ఇందిరమ్మ గృహ నిర్మాణానికి భూమి పూజ





**సిర్పూర్ టి,(జనంసాక్షి) :**మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో మోడల్ ఇందిరమ్మ గృహ నిర్మాణానికి భాజపా ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, ఎమ్మెల్సీ దండే విట్టల్, సోమవారం భూమి పూజ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పేద ప్రజలకు ఫ్యామిలీ డిజిటల్ కార్డ్స్ అందజేస్తామని అన్నారు, నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు కావడం జరిగిందన్నారు. 70 గజాల భూమిలో 400 స్క్వార్ యాడ్ భూమిలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించడం జరుగుతుందన్నారు. రెండవ విడతలో భూమిలేని నిరుపేదలకు 120 గజాలలో ఇల్లు కట్టిస్తామన్నారు. జనవరి 26న రిపబ్లిక్ డే రోజున ఈ నాలుగు స్కీం లను కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వబోతున్నామని తెలియజేశారు. వ్యవసాయ భూమిలేని కూలీలకు సంవత్సరానికి 12000 రూపాయలు రెండు విడుదలగా కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తామన్నారు. అదేవిధంగా వ్యవసాయానికి యోగ్యంగా ఉన్న భూమంతటికి రైతుబంధు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భావన నిర్మాణ డి వేణుగోపాల్, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో సత్యనారాయణ, ఇరు వర్గాల కార్యకర్తలు మండల నాయకులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ఆధునిక ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణానికి 3కోట్ల 95 లక్షలు మంజూరు

**మహదేవపూర్,జనవరి 20 (జనంసాక్షి) :** ఐటీ శాఖ శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దీళ్ల శ్రీధర్ బాబు ప్రతిపాదన మేరకు కాళేశ్వరం ఆధునిక ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణానికి రూ.3. 95 కోట్లని మంజూరు చేయడంపై బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు. మాజీ సింగిల్ విండో చైర్మన్ ఈ వామన్ రావు.హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు. మాజీ సింగల్ వీండో చైర్మన్ ఈ వామన్ రావు మాట్లాడుతూ. సరస్వతి పుష్కరాల సందర్భంగా రాష్ట్ర మంత్రి దుద్దీళ్ళ శ్రీధర్. కాళేశ్వరం దేవాలయం అభివృద్ధి చేయడంమె లక్ష్యంగా 2027 లో జరిగే పుష్కరాలు జరిగే సందర్భంగా కాళేశ్వర దేవాలయనికి మాస్టర్ ప్లాన్ తయారుచేసి ఈ దేవాలయాన్ని సర్వాంగ సుందరంగా తయారు చేయడానికి అందులో భాగంగా రాబోయే సరస్వతి పుష్కరాల కొరకు సరస్వతి పుష్కరాల సందర్భంగా కాళేశ్వరంలోఒక్క మోడల్ సుందరమైన ఆర్టీసి బస్టాండ్ ఏర్పాటు చేయడమే లక్ష్యంగా మహారాష్ట్ర చతిస్గడ్ తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్యలో ఉన్నటువంటి ప్రజల సౌకర్యార్థం కోసం దక్షిణ కాశీగా ప్రసిద్ధి గాంచిన ప్రముఖ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి పుణ్యక్షేత్రమైనటువంటి ఈ ప్రాంత ప్రజలకు ఎంతో అవసరంఉన్నందు మంత్రి శ్రీధర్ బాబు. శ్రీధర్ బాబు. ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అదే విధంగా మహారాష్ట్ర తెలంగాణ మధ్యలో ఉన్నటువంటి ప్రజల సౌకర్యార్థం కోసం కాళేశ్వరం బస్టాండ్ ఏర్పాటు చేయడం ఈ ప్రాంత ప్రజలకు ఎంతో అవసరంగా ఉంటుంది అదేవిధంగా సరస్వతి పుష్కరాలు సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నుండి 25 కొట్ల రూపాయల కూడా అభివృద్ధి కార్యక్రమానికి మంజూరు చేయడం జరిగింది. ఆ పనులు కూడా కొనసాగడం జరుగుతుంది. అలాగే ఇంకా రూ.10 కోట్ల కూడా ప్రపోజల్ పంపడం జరిగింది. 10 కోట్ల రూపాయలు త్వరలో మంజూరు చేయడం జరుగుతుందని ఐటి శాఖమంత్రి చెప్పడం జరిగిందన్నారు. అదేవిధంగా దాదాపు సుమారు కాలేశ్వరం అభివృద్ధికి 35 కోట్ల రూపాయలతోసరస్వతి పుష్కరాలు అభివృద్ధి చేపట్టడం జరుగుతుందని ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యహారాల శాఖ మంత్రి దుద్దీళ్ల శ్రీధర్ బాబు.రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ తెలియజేస్తున్నాం. తెలంగాణ రాష్ట్రములోనే ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి దేవాలయమును సర్వాంగ సుందరంగా తయారు చేస్తూ సరస్వతి పుష్కరాలు తర్వాత గోదావరి పుష్కరాల వరకు ఐటి శాఖ మంత్రి దాదాపు ఇంకా అభివృద్ధి చేయడం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఈ బస్టాండ్ నిర్మాణానికి ఒక మూడు ఎకరాల స్థలంలో ఒక ప్రత్యేకమైన నమూనా ఆర్టీసీ బస్టాండ్ తయారు చేయడం మంత్రి శ్రీధర్ బాబు పూనుకోవడం జరిగిందని మంత్రికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. వారి వెంట కోట సమ్మయ్య ఉన్నారు.



# ఇన్స్పెక్టర్ గోపిని అభినందించిన ఏసిపి నందిరాం నాయక్



**వరంగల్ ఈస్ట్, జనవరి 20 (జనంసాక్షి) :**హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో జరిగిన పోలీస్ వార్షిక స్పోర్ట్స్ అండ్ గేమ్స్ పోటీలలో సెంట్రల్ జోన్ టీంకు బాధ్యత వహించి బాస్కెట్బాల్ లో బెస్ట్ ఆల్ రౌండ్ పెర్ఫార్మెన్స్ ప్రదర్శించినందుకు గాను సోమవారం మట్టవాడ ఇన్స్పెక్టర్ గోపిని వరంగల్ ఏసిపి నందిరాం నాయక్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్లు నవీన్, సాంబయ్య, లచ్చయ్య సిబ్బంది పాల్గొన్నారు.

## సాగుకి యోగ్యం కాని భూములను గుర్తించాలి



**నల్లబెల్లి, జనవరి 20 (జనంసాక్షి):**వ్యవసాయ సాగు కి యోగ్యం కాని భూములను గుర్తించాలని జిల్లా వ్యవసాయ అధికారి అనురాధా అన్నారు. రైతు భరోసా సర్వేలో భాగంగా మండలంలోని దస్తగిరి పల్లె, రుద్రగూడెం గ్రామాలను సోమవారం ఆమె ఆకస్మికతనికి చేశారు. ఈ సందర్భంగా అనురాధా మాట్లాడుతూ సర్వే నెంబరు గల వ్యవసాయ భూములల్లో ఇటుక బట్టిలు గాని, గోదాములు గానీ, ఇళ్ల నిర్మాణాలు చేపట్టినట్లయితే అట్టి భూములను సాగుకి యోగ్యం కానీ భూములుగా గుర్తించాలని తెలిపారు. భూముల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రజిత, ఏఈవోలు శివకుమార్, విశ్వభాను, రెవిన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు శ్రావణ్ కుమార్, పద్మనాభ స్వామి, రైతులు పాల్గొన్నారు.

# బ్రిడ్జి నిర్మాణ పనులను శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**సారంగాపూర్,జనవరి 20(జనంసాక్షి) :**సారంగాపూర్ మండలంలో ఆర్ అండ్ బి రోడ్డు జాం నుండి బీరవెల్లి వయా గోడిసెర కి.మీ 5కి మీ 900 మీ వరకు సుమారు రూ. 1.85 కోట్ల PMGSY నిధుల ద్వారా బ్రిడ్జి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సోమవారం శుకుస్తాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిర్మల్ నియోజకవర్గంలో ప్రస్తుతం 850 కోట్ల మేర అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. తనను ఆశీర్వదించిన నియోజకవర్గ ప్రజలు కోసం అహర్నిశలు శ్రమిస్థానన్ని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వంతో కొట్లాడి నియోజక వర్గానికి రావాల్సిన నిధులు తెస్తామన్నారు.నియోజక వర్గంలో ప్రతీ మారుమూల గ్రామాలకు రోడ్డు, త్రాగు నీరు కనీస సౌకర్యాల కల్పన కు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు. కరిపే విలాస్,రాంశంకర్ రెడ్డి సాగర్ రెడ్డి, ఎల్లయ్య, మధు, విజయ్, రాజేశ్వర్, చారి, రాజ రెడ్డి , పోతన్న, భోజన్న, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు పత్రం



**మహదేవపూర్,జనవరి 20 (జనంసాక్షి) :** వర్గీకరణ కోరే వారిని బహిష్కరించాలని సభ్య సమాజాన్ని కించపరిచే విధంగా కాకుండా సుప్రీంకోర్టు తీర్పును తప్పుపడుతూ మందకృష్ణ మాదిగపై అనుచిత వాక్యాలు చేసిన మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు పసులరామూర్తిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని మహదేవపూర్ పోలీస్ స్టేషన్లో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లం పల్లి సురేష్ ఫిర్యాదు చేసినట్లు తమఫిర్యాదు పత్రములో పేర్కొన్నారు. ఆయన వెంట మర్పిఎస్ సీనియర్ నాయకులు ధర్మయ్య లింగాల సీనయ్య తోటి చెల్లెదు ద్రుగాయ మంతిని రవితేజ కొలుగూరి శ్రీకాంత్ లింగాల సుశాంత్ ఉన్నారు.

# అగ్నికి ఆహుతైన ఇల్లు



**కొత్తగూడ,(జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం చెరువు ముందు తండా గ్రామానికి చెందిన గుగులోత్ లచ్చిరాం రాజమ్మ దంపతుల ఇల్లు అగ్గి రాసుకొని పూర్తిగా దగ్ధం కావడం జరిగింది.బాధిత లచ్చిరాం మాట్లాడుతూ వ్యవసాయ పనులకు వెళ్లి తిరిగి వచ్చేసరికి ఇల్లు పూర్తిగా కాలిపోవడం జరిగిందని లక్ష రూపాయల పైగా ఆస్తి నష్టం జరిగిందని బోరున విలపించాడు.ప్రభుత్వం ఆదుకోవాలని కోరడం జరిగింది.

# చెప్యాల మరణం తీరనిలోటు



**భీమదేవరపల్లి,జనవరి 20,(జనంసాక్షి) :**ప్రశ్నించే గొంతుక మూగబోయిందని పీపుల్స్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు గడ్డం రఘు,అన్నారు. భీమదేవరపల్లి మండలం ధర్మారం గ్రామం చెందిన తెలంగాణ ఉద్యమకారుడు చెప్యాల ప్రభాకర్ కుటుంబాన్ని ఆదివారం పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తమతో పాటుగా అనేక పోరాటాలలో తన వంతు సహకారం అందించిన మహానేత చనిపోవ డం బాధాకరం అన్నారు.ఆయన లేని లోటు కరీంనగర్ ఉమ్మడి జిల్లాకు, హనుమకొండ జిల్లాకు తీరని లోటని వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిపుల్స్ పార్టీ ఆప్ ఇండియా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు గడ్డం రఘు,సంధ్యల వెంకన్న పిపుల్స్ పార్టీ సలహాదారులు ఆర్థిక కార్తీక్,రాజేష్,రమేష్, పాల్గొన్నారు.

# గిరిజన దర్బార్‌లో సమర్పించిన దరఖాస్తులకు సత్వరమే పరిష్కరించాలి

◆ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐటీడీఏ





**ఏటూరునాగారం,(జనంసాక్షి):** సోమవారం సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్ లో గిరిజనుల నుండి వచ్చిన వినతులను స్వయంగా స్వీకరించి సమస్యలను త్వరిత గతిన పరిష్కారం చూపాలని సంబంధిత సెక్టార్ అధికారులకు గౌరవ ప్రాజెక్ట్ అధికారి చిత్ర మిశ్ర ఐఏఎస్ ఐటిడిఏ ఏటూరునాగారం ఆదేశించినారు. ఈ గిరిజన దర్బార్‌లో వివిధ మండలాల నుండి వచ్చిన గిరిజనులు (24) దరఖాస్తులను ఐటీడీఏ పిఓ ఏటూరునా గారంకి స్వయంగా గిరిజనులు సమర్పించడం జరి గింది. ఈ కార్య క్రమంలోవై పోచం డిడి -టి డబ్ల్యూ ఐటిడిఏ ఏటూరు నాగా రం, ఎం రాజ్ కుమార్ ఏఓ, వై కిషోర్ డీటీ రోఫర్, ఇ ప్రభాకర్ ఏ ఇ, ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆర్ఐ టిఐ ఏటూరునాగారం, బాలాజీ జీసీసీ, సంబందిత అధికారులు గ్రీవెన్స్ సెల్‌లో పాల్గొన్నారు.

# కుట్టు మిషన్ కేంద్రం ప్రారంభం



**బోథ్,(జనంసాక్షి):** మండల కేంద్రంలో యశోద ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ కేంద్రాన్ని సోమవారం మార్కెట్ చైర్మన్ గంగయ్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఫౌండేషన్ డైరక్టర్ సంధ్యరాణి మాట్లాడుతూ యశోద ఫౌండేషన్ ద్వారా అనేక ప్రాంతాల్లో కుట్టు మిషన్ కేంద్రాలు ఏర్పాటు చేశామని పేదలకు తక్కువ ధరకే దుస్తులు కుట్టడం జరుగుతుందని తెలిపారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సురేందర్, మాసం అనిల్, పసుల చంటి,రమేష్, నారాయణ, గౌస్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.